



# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

RNI APTEL : 2023/88704





శివసూర్య

విలేకర్లు కావలెను

కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.

ఎడిటర్ : బి. శివరాముడు

9494741301, 9346185399.



కర్నూలు సంపుటి : 03, సంచిక : 326 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/మంగళవారం -04 - ఆగష్టు - 2026

Published From Kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,


### కావేరి వివాదం: కర్ణాటక ప్రయోజనాలే
## ముఖ్యమన్న డీకే శివకుమార్



2లో

- కావేరి జలాల వివాదంపై బంద్‌లకు పిలుపునివ్వొద్దని పార్టీలకు సీఎం విజ్ఞప్తి
- కర్ణాటక ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టీకరణ
- తీవ్ర వర్షాభావం నేపథ్యంలో తాగునీటికే మొదటి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడి

## ఒప్పందానికి అమెరికా కట్టుబడాలి
### ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్



2లో

- అమెరికాపై ఒత్తిడి తీసుకురావాలన్న ఇరాన్ అధ్యక్షుడు
- శాంతి ఒప్పందానికి కట్టుబడేలా చేయాలని సూచన
- ఇదే తమ విదేశాంగ విధానంలో కీలకం అంటున్న ఇరాన్
- శత్రువుల ముప్పును తీవ్రంగానే పరిగణిస్తామన్న రక్షణ మంత్రి

### రంగం భవిష్యవాణి..
## ప్రాణ నష్టం తప్పదంటూ స్వర్ణలత హెచ్చరిక




- ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలు, అగ్ని ప్రమాదాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి



2లో

### అమరావతి ఐకానిక్ భవనాల నిర్మాణాలు టార్గెట్స్ ప్రకారం పూర్తి కావాలి: మంత్రి నారాయణ

- ఐకానిక్ భవనాల నిర్మాణ పనులు పురోగతిపై నారాయణ సమీక్షా సమావేశం
- నిర్మాణాలు ఏయే దశల్లో ఉన్నాయో అధికారుల నుంచి తెలుసుకున్న నారాయణ
- వర్షాల కారణంగా నిర్మాణ పనులు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలన్న మంత్రి

### రాష్ట్రంలో అరాచక పాలన
# పరాకాష్టకు చేరింది
### ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదు

- ★ ప్రజలు ఎన్నుకున్న విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా?
- ★ ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని ఉగ్రవాదిలా అరెస్ట్ చేశారని ఆగ్రహం
- ★ సీదిరి అప్పలరాజు, ముస్తఫాలపై అక్రమ కేసులు బనాయించారని ధ్వజం
- ★ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చడానికే దాడులు, అరెస్టులు



అమరావతి: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, 'నారాసుర పాలన'లో అరాచకం పరాకాష్ఠకు చేరిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాడి చేసిన అధికార పార్టీ వారికి మిగతా 2 లో

### భారత ఐటీ రంగానికి కొత్త హెచ్చరిక..
## హెచ్‌సీఎల్ టెక్‌తో ఒప్పందంలో గూగుల్ కోత



2లో

- హెచ్‌సీఎల్‌టెక్ ఒప్పందాన్ని ఏటా 5 కోట్ల డాలర్లు తగ్గించిన గూగుల్
- ఏఐ, ఆటోమేషన్‌తో అవుట్‌సోర్సింగ్‌లో మార్పులు
- వెయ్యి మంది ఉద్యోగుల పునర్విభజనకు అవకాశం



2లో

### గ్రాడ్యుయేట్, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ
## అభ్యర్థిత్వాలపై కాంగ్రెస్ కసరత్తు


- నవంబర్‌లో 3 గవర్నర్ కోటా, మార్చిలో రెండు గ్రాడ్యుయేట్ స్థానాలకు ఎన్నికలు
- గ్రాడ్యుయేట్ స్థానాలపై పలువురు కాంగ్రెస్ నేతల ఆసక్తి
- నల్లగొండ రేసులో గుత్తా అమిత్‌రెడ్డి.. హైదరాబాద్ నుంచి సామా రామ్మోహన్‌రెడ్డి
- పోటీలో దొమ్మాటి సాంబయ్య, లోకేశ్ యాదవ్, చనగాని దయాకర్

# వేణు రాసింది సూసైడ్ నోట్ కాదు..
### కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఛార్జ్‌షీట్ రాశాడు

- ఎన్నికల సమయంలో యువతను వాడుకోవడం.. ఆ తర్వాత నట్టేట ముంచటం కాంగ్రెస్‌కు ఆనవాయితీగా మారింది
- జాబ్ క్యాలెండర్ పేరిట కాంగ్రెస్ యువతను నమ్మించి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం
- ఎన్నికల ముందు డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ నేతలు బిల్డప్ ఇచ్చారు




హైదరాబాద్: ఎన్నికల సమయంలో యువతను వాడుకోవడం.. ఆ తర్వాత నట్టేట ముంచటం కాంగ్రెస్‌కు ఆనవాయితీగా మారిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఖమ్మం జిల్లాలో యువకుడి ఆత్మహత్య ఘటన ఆవేదన కలిగించిందన్న ఆయన.. జాబ్ క్యాలెండర్ పేరిట కాంగ్రెస్ యువతను నమ్మించి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2 లో



2లో

## ఎగువ నుంచి తరలివస్తున్న కృష్ణమ్మ

- రోజుకు 12 టీఎంసీలకు పైగా శ్రీశైలంలో పెరుగుతున్న నిల్వ
- గోదావరిలో తగ్గిన ప్రవాహం
- జూరాల వద్ద 1.56 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా దిగువకు 1.52 లక్షల క్యూసెక్కులు విడుదల
- శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం

## 'జంగిల్ రాజ్'ను అంతం చేసి నాగరిక సమాజం నిర్మిస్తున్నాం
### హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ స్లంప్‌కు మేం కారణం కాదు

- హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ మందగమనానికి హైడ్రా కారణం కాదన్న రంగనాథ్
- నగరంలో మూడు మూడున్నర లక్షల ఫ్లాట్లు అమ్ముడుపోకుండా ఉన్నాయని వెల్లడి
- గతంలో ఇక్కడ జంగిల్ రాజ్ నడిచిందని, దాన్ని మారుస్తున్నామని వ్యాఖ్య
- ఆస్తి కొనే ముందు పెళ్లి సంబంధంలా విచారణ చేయాలని సూచన



హైదరాబాద్: హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న మందగమనానికి, ఆక్రమణలపై తాము తీసుకుంటున్న కఠిన చర్యలకు సంబంధం లేదని హైడ్రా కమిషనర్, ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. మార్కెట్‌లో నెలకొన్న వ్యవస్థాగత లోపాలు, భారీగా పేరుకుపోయిన అమ్ముడుపోని మిగతా 2 లో

## ఏడు రోజుల్లో 17.61 లక్షల ఇళ్లకు..
## ప్రభుత్వంపై విశ్వాసానికి నిదర్శనం

- ఏపీలో ఇంటింటికీ టీడీపీ
- 7 రోజుల్లో 17.61 లక్షల కుటుంబాలను కలిసిన కూటమి శ్రేణులు
- ఆదివారం సెలవు రోజైనా 3 లక్షలకు పైగా గృహాలను సందర్శించిన నేతలు
- టెలీకాన్ఫరెన్స్ ద్వారా పురోగతిని సమీక్షించిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- టెక్నాలజీతో కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నారా లోకేశ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమిలోని తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికీ టీడీపీ -- 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి--సంక్షేమం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. ఏడో రోజైన ఆదివారం కూడా ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మిగతా 2 లో



2లో

## కేరళలో భారీ వర్షాలు.. 9 జిల్లాల్లో స్కూళ్లకు సెలవు, రాష్ట్రవ్యాప్తంగా ఎల్లో అలర్ట్

- కేరళను ముంచెత్తిన భారీ వర్షాలు
- రాష్ట్రంలోని 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

కేరళ : కేరళ రాష్ట్రంలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆదివారం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా

## కావేరి వివాదం: కర్ణాటక ప్రయోజనాలే
# ముఖ్యమన్న డీకే శివకుమార్

కర్ణాటక :కావేరి జలాల పంపిణీ వివాదంపై ఎలాంటి బంద్‌లకు పిలుపునివ్వొద్దని రాజకీయ పార్టీలు, కన్నడ సంఘాలకు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం కావేరి జలాల యాజమాన్య ప్రాధికార సంస్థ (సీడబ్ల్యూఎంఏ), కావేరి జలాల నియంత్రణ కమిటీ (సీడబ్ల్యూఆర్‌సీ) ఆదేశాలపై చర్చించేందుకు నిర్వహించిన అఖిలపక్ష సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తమిళనాడుకు 3,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని సీడబ్ల్యూఎంఏ, సీడబ్ల్యూఆర్‌సీ ఆదేశించినప్పటికీ, చట్టపరిధిలోనే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతామని శివకుమార్ తెలిపారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతంలో కేవలం 35 శాతం మాత్రమే నమోదైందని, రాష్ట్రం తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటోందని వివరించారు. ప్రస్తుతానికి తాగునీటి అవసరాలకే ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, సాగునీటికి కాకుండా కేవలం తాగునీటి చెరువులను నింపేందుకే కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తున్నామని చెప్పారు. గత ఏడాది జులైలో సుమారు 31 టీఎంసీల నీటిని విడుదల చేయగా, ఈసారి జలాశయాల్లోకి నీటి ప్రవాహం లేకపోవడంతో కేవలం 3.6 టీఎంసీల నీటిని మాత్రమే విడుదల చేశామని సీఎం తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలతో పరిస్థితి కొద్దిగా మెరుగుపడిందన్నారు. కావేరి అంశంపై ప్రభుత్వ వైఖరికి అఖిలపక్ష సమావేశంలో అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని, ఈ ఐక్యతను కొనసాగించాలని కోరారు. ఈ సమస్యపై ప్రధాని నరేంద్ర మోదీని కలిసేందుకు అఖిలపక్ష బృందంతో అపాయింట్‌మెంట్ కోరామని, ప్రధాని సానుకూలంగా స్పందించారని శివకుమార్ వెల్లడించారు. కావేరి వివాదానికి మేకెదాటు ప్రాజెక్టే శాశ్వత పరిష్కారమని ఆయన పునరుద్ఘాటించారు.

# ఒప్పందానికి అమెరికా కట్టుబడాలి

ఢిల్లీ: ఇరాన్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందానికి అమెరికా కట్టుబడేలా ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ఈ ఒప్పందం విషయంలో తమ దేశ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యుల మధ్య పూర్తి ఏకాభిప్రాయం ఉందని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. భవిష్యత్తులో ఇరాన్ విదేశీ సంబంధాలకు ఈ ఒప్పందమే కేంద్ర బిందువుగా ఉంటుందని పెజెష్కియాన్ అభిప్రాయపడ్డారు. "శత్రువులు తాము సంతకం చేసిన ఒప్పందాలకు కట్టుబడి ఉండేలా మనం ఒత్తిడి చేయాలి. ఈ ఒప్పందం వల్ల మన దేశంతో పాటు ఈ ప్రాంతంలోని మిత్రదేశాల భద్రత మరింత మెరుగుపడుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఇదే సమయంలో, శత్రువుల నుంచి ఎదురయ్యే ప్రతి ముప్పును తాము తీవ్రంగా పరిగణిస్తామని, వాటిని కేవలం మానసిక యుద్ధంగా భావించి కొట్టిపారేయబోమని ఇరాన్ తాత్కాలిక రక్షణ మంత్రి సయ్యద్ మజీద్ ఎబ్న్ అల్-రజా అన్నారు. ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవడానికి, నిరోధక శక్తిని బలోపేతం చేసుకోవడానికి ఈ సన్నద్ధత దోహదపడుతుందని ఆయన వివరించారు. జూన్ 18న ఇరాన్, అమెరికా మధ్య ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం 60 రోజుల్లోగా తుది ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది. అయితే, ఇటీవల ఇరు దేశాల మధ్య పెరిగిన ఉద్రిక్తతల కారణంగా ఈ చర్చల ప్రక్రియ ప్రభావితమైంది. గతంలో హర్మూజ్ జలసంధిలో నౌకలపై దాడులు జరిగిన నేపథ్యంలో, అమెరికా ఇరాన్ లక్ష్యాలపై దాడులు చేయగా, ఇరాన్ సైతం ప్రతిగా ఆ ప్రాంతంలోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది.

## భారత ఐటీ రంగానికి కొత్త హెచ్చరిక..
## హెచ్‌సీఎల్ టెక్‌తో ఒప్పందంలో గూగుల్ కోత

ఢిల్లీ: ఏఐ ప్రభావం ఐటీ రంగంపై మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు భారీ మానవ వనరులపై ఆధారపడిన ప్రాజెక్టులు ఇప్పుడు ఆటోమేషన్, కృత్రిమ మేధతో కొత్త రూపం దాలుస్తున్నాయి. ఈ మార్పులో భాగంగా గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. దశాబ్దకాలంగా హెచ్‌సీఎల్‌టెక్‌తో కొనసాగుతున్న ఒప్పందాన్ని కుదిస్తూ కొత్త సంకేతాలు ఇచ్చింది. అయితే ఉద్యోగుల తొలగింపుల కంటే పనుల పునర్విభజనకే కంపెనీ ప్రాధాన్యం ఇవ్వడం గమనార్హం. అయితే భారత ఐటీ రంగానికి ఈ పరిణామాన్ని కొత్త హెచ్చరికగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. గూగుల్ తన అప్లికేషన్ డెవలప్‌మెంట్, ఇంజినీరింగ్ సేవల్లో భాగంగా హెచ్‌సీఎల్‌టెక్‌కు అప్పగించిన అవుట్‌సోర్సింగ్ ఒప్పందాన్ని ఏడాదికి ఐదు కోట్ల డాలర్ల మేర తగ్గించినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. దాదాపు పదేళ్లుగా కొనసాగుతున్న ఈ ఒప్పందం విలువ గతంలో ఏటా సుమారు 20 కోట్ల డాలర్లుగా ఉండేది. ఇప్పుడు దాని పరిధిని కుదించడంతో హెచ్‌సీఎల్‌టెక్‌కు వచ్చే వార్షిక ఆదాయంలో 5 కోట్ల డాలర్ల తగ్గుదల ఉండొచ్చని అంచనా. ఇది కంపెనీ మొత్తం వార్షిక ఆదాయంలో సుమారు 0.3 శాతం మాత్రమే. ఈ నిర్ణయం వల్ల భారీ స్థాయిలో ఉద్యోగాల కోత ఉండదని సమాచారం. గూగుల్ ప్రాజెక్టుపై పనిచేస్తున్న దాదాపు వెయ్యి మంది హెచ్‌సీఎల్‌టెక్ ఉద్యోగులను ఇతర ప్రాజెక్టులకు మార్చనున్నట్లు తెలుస్తోంది. ఏఐ, క్లౌడ్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు సంబంధించిన కొత్త పనుల్లో వీరిని వినియోగించే అవకాశం ఉంది. నైపుణ్యం కలిగిన సిబ్బందిని కొనసాగిస్తూ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు మార్చడం ఐటీ రంగంలో పెరుగుతున్న ధోరణిగా నిపుణులు చెబుతున్నారు.

## అమరావతి ఐకానిక్ భవనాల నిర్మాణాలు
## టార్గెట్స్ ప్రకారం పూర్తి కావాలి: మంత్రి నారాయణ

అమరావతి: రాజధాని అమరావతి పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల నిర్మాణ పనుల పురోగతిపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఆర్‌డీఏ ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, నిర్మాణ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో కలిసి పనుల తీరుతెన్నులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సమావేశంలో ఏజీఐసీఎల్ ఎండీ అభిషేక్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాల్‌రెడ్డితో పాటు పలువురు చీఫ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. అమరావతి ల్యాండ్‌మార్క్‌లుగా నిలవనున్న అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల నిర్మాణ పనులు ఏయే దశల్లో ఉన్నాయనే వివరాలను నారాయణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా నిర్మాణాలు నిలిచిపోకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటూ పనులను నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు (టార్గెట్స్) ప్రకారమే రాజధాని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్ట్ సంస్థలకు, అధికారులకు మంత్రి నారాయణ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# ఎగువ నుంచి తరలివస్తున్న కృష్ణమ్మ

హైదరాబాద్, బ్రహ్మగిరి(అమ్రాబాద్), న్యూస్‌టుడే: శ్రీశైలానికి కృష్ణా ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. కర్ణాటకలోని ఆలమట్టి, నారాయణపూర్‌ల నుంచి కృష్ణమ్మ తరలివస్తూనే ఉంది. రోజుకు 12 టీఎంసీలకు పైగానే జలాశయంలో నిల్వ పెరుగుతోంది. ఆలమట్టికి 1.03 లక్షల క్యూసెక్కులు వస్తుండగా దిగువకు 1.11 లక్షల క్యూసెక్కులు వదులుతున్నారు. నారాయణపూర్‌కు 1.11 లక్షల క్యూసెక్కులు వస్తుండగా అంతే మొత్తం వదులుతున్నారు. జూరాల వద్ద 1.56 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా దిగువకు 1.52 లక్షల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దీంతో శ్రీశైలం జలాశయం నీటిమట్టం ఆదివారం సాయంత్రం 6 గంటలకు 849.70 అడుగులకు చేరింది. మరోవైపు గోదావరిలో ప్రవాహం నెమ్మదించింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 10,358 క్యూసెక్కులు వస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టులో నిల్వ 31.92 టీఎంసీలకు (పూర్తి నిల్వ 80.5 టీఎంసీలు) చేరుకుంది. కడెం నుంచి 4 వేల క్యూసెక్కులు విడుదలవుతుండగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 8,326 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. దిగువకు అంతే మొత్తం విడుదల చేస్తున్నారు. సుందిళ్లకు 3 వేల క్యూసెక్కులు, అన్నారానికి 11 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా అంతే మొత్తం మేడిగడ్డ వైపునకు విడుదల చేస్తున్నారు. ప్రాణహిత, గోదావరి ప్రవాహాలు కలిపి మేడిగడ్డకు 5.52 లక్షల క్యూసెక్కులు వస్తున్నాయి. సమ్మక్కసాగర్ బ్యారేజీకి 5.54 లక్షల క్యూసెక్కులు వస్తుండగా అంతే దిగువకు వదులుతున్నారు. భద్రాచలం ఎగువన ఉన్న సీతమ్మసాగర్ బ్యారేజీ వద్ద 8.53 లక్షల క్యూసెక్కుల ప్రవాహం నమోదయింది. భద్రాచలం వద్ద రెండు రోజులు ఉద్ధృతంగా ప్రవహించిన గోదావరి శాంతించింది.

## బీహార్ ఉపఎన్నికల్లో సంచలనం..
## బీజేపీకి బలమైన బాంకిపూర్ లో ప్రశాంత్ కిశోర్ లీడ్




ఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీల వివాదం, విద్యార్థి ఉద్యమాల అనంతరం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరిగిన ఉపఎన్నికల ఓట్ల లెక్కింపు రసవత్తరంగా సాగుతోంది. ఇందులో బీహార్‌లోని బాంకిపూర్ అసెంబ్లీ నియోజకవర్గం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. రాజకీయ వ్యూహకర్త నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన జనసురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ … తొలి రౌండ్ల లెక్కింపులో స్పష్టమైన ఆధిక్యంలోకి దూసుకెళ్లారు. దశాబ్దాలుగా బీజేపీకి తిరుగులేని అడ్డాగా ఉన్న బాంకిపూర్ స్థానంలో ప్రశాంత్ కిశోర్ లీడ్ సాధించడం ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ స్థానానికి ప్రతినిధిగా ఉండి రాజ్యసభకు వెళ్లిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాజీనామాతో ఇక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. అయితే, బీజేపీ చివరి నిమిషంలో అభ్యర్థిని మార్చడం, వైరి పక్షాల నుంచి గట్టి పోటీ ఎదురవ్వడంతో ఇక్కడ త్రిముఖ పోటీ ఏర్పడింది. మరోవైపు మధ్యప్రదేశ్‌లోని దతియా, గుజరాత్‌లోని మంజల్పూర్ నియోజకవర్గాల్లోనూ ఓట్ల లెక్కింపు ఉత్కంఠభరితంగా సాగుతోంది. దతియాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజేంద్ర భారతి అనర్హత వేటుతో ఖాళీ అయిన స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. ఇక్కడ బీజేపీ తరఫున తొలిసారి పోటీ చేస్తున్న అశుతోష్ తివారీకి, కాంగ్రెస్ అభ్యర్థి ఘనశ్యామ్ సింగ్ గట్టి పోటీ ఇస్తున్నారు. మాజీ హోంశాఖ మంత్రి నరోత్తమ్ మిశ్రా అనుచరుల తీవ్ర నిరసనల మధ్య సాగిన ఈ ఎన్నికల్లో ఓటర్లు ఎవరివైపు మొగ్గారనేది ఆసక్తికరంగా మారింది. మొత్తంమీద, ఈ ఉపఎన్నికల ఫలితాలు దేశంలోని యువ ఓటర్ల మూడ్‌ను, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని స్పష్టంగా చూపించబోతున్నాయి.

# వేణు రాసింది సూసైడ్ నోట్ కాదు..

హైదరాబాద్: ఎన్నికల సమయంలో యువతను వాడుకోవడం.. ఆ తర్వాత నట్టేట ముంచటం కాంగ్రెస్‌కు ఆనవాయితీగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఖమ్మం జిల్లాలో యువకుడి ఆత్మహత్య ఘటన ఆవేదన కలిగించిందన్న ఆయన.. జాబ్ క్యాలెండర్ పేరిట కాంగ్రెస్ యువతను నమ్మించి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కానీ, ఎన్నికల ముందు డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ నేతలు బిల్డప్ ఇచ్చారు. కానీ, రెండున్నరేళ్లుగా జాబ్‌క్యాలెండర్ ఇవ్వలేదు. తెలంగాణ యువత.. ప్రత్యేకించి నిరుద్యోగులు నిర్వేదంలో ఉన్నారు. డిప్యూటీ సీఎం భట్టి నియోజకవర్గంలో వేణు అనే యువకుడు లేఖ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు ఇస్తే తమకు ఈ పరిస్థితి వచ్చేది కాదని వేణు తన లేఖలో రాశాడు. అలాగే బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఇచ్చారని కూడా గుర్తు చేశాడు. వేణు రాసింది సూసైడ్ నోట్ కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఛార్జ్‌షీట్ రాశాడు. బీఆర్ఎస్ హయాంలో 2 లక్షల 42 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చాం. హైదరాబాద్‌లో 142 ఫ్లైఓవర్లు నిర్మించిందెవరు? సచివాలయం కట్టించింది ఎవరు? బీఆర్ఎస్ హయాంలో చివర 48 వేల పోస్టులను నోటిఫికేషన్ ఇచ్చాం. రేవంత్ పాలనలో విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మానవతా దృక్పథం లేకుండా సీఎం రేవంత్ వ్యవహరిస్తున్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అని మాట్లాడారు. విద్యార్థుల విలువ సీఎం రేవంత్‌కు ఏం తెలుసు?. అసలు నిరుద్యోగులకు ఆయన ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?. పోలీసు ఉద్యోగాలు 20 వేలు ఖాళీ ఉన్నాయి. 7 వేల ఉద్యోగాలకే నోటిఫికేషన్ ఎందుకిచ్చారు?. యూత్ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ 24 హామీలు ఇచ్చింది. అశోక్? నగర్‌లో సాక్షాత్తు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు విలువ లేదు. ముఖ్యమంత్రి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నా రాహుల్ పట్టించుకోరా? ఇతర రాష్ట్రాల్లో విద్యార్థులపై దాడులు జరిగితే వెళ్తున్న ఆయన.. అసలు హైదరాబాద్‌కు ఎందుకు రావడం లేదు?. తెలంగాణ వైపు చూసే దమ్మే ఆయనకు లేదా? కాంగ్రెస్, బీజేపీ యువతను వాడుకుంటోంది. రాహుల్, రేవంత్ తెలంగాణ యువతను మోసం చేశారు. వాళ్లు ఇద్దరు ప్రకటించిన డిక్లరేషన్లు, కార్డులు క్రిమినల్ వేస్ట్. మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం రూ.100 కోట్లు ఖర్చు చేయడం క్రిమినల్ వేస్ట్. అత్యధిక క్రిమినల్ కేసులున్న వ్యక్తి సీఎం కావడం క్రిమినల్ వేస్ట్. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్ని ఉద్యోగాలు ఇచ్చింది. వేణు సూసైడ్‌కు సమాధానం చెప్పే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని కేటీఆర్ నిలదీశారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు అప్లికేషన్ ఫారాలు నింపడం రాదని రేవంత్ అన్నారు. ఆ మాటలకు మేం బాధపడ్డాం. అసలు ఆయనకు ఎన్నికల అఫిడవిట్ ఫారం నింపడం వచ్చా?. ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్మాణాలు తెలుసు.. కాంగ్రెస్‌కు ఎలా సమాధి కట్టాలో తెలుసు. ఆత్మహత్యలు చేసుకోవద్దని విద్యార్థులను కోరుతున్నాం. మళ్లీ పక్కా ప్రణాళికతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు కదా.. ముందు ఆ హామీని నెరవేర్చండి. యువత సమస్యలపై అసెంబ్లీలో చర్చకు రండి అని కేటీఆర్ రేవంత్ సర్కార్‌కు సవాల్ విసిరారు.

## ఏడు రోజుల్లో 17.61 లక్షల ఇళ్లకు..
## ప్రభుత్వంపై విశ్వాసానికి నిదర్శనం

మొదటి పేజి తరువాయి

కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఏడు రోజుల్లో కూటమి శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 17,61,197 ఇళ్లను సందర్శించి, ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏ మాత్రం విరామం తీసుకోకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడో రోజు ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3,01,197 ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో ప్రభుత్వం రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన వంటి రంగాల్లో సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన ప్రయోజనాలను గణాంకాలతో సహా తెలియజేశారు. ఈ కార్యక్రమ పురోగతిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సెలవు రోజు కూడా కష్టపడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. మరోవైపు, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన సూచనలు చేస్తున్నారు. ఆదివారం కూడా విశేష ఉత్సాహంతో పాల్గొనడం, ప్రజల నుంచి వస్తున్న సానుకూల స్పందన చూస్తుంటే ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం స్పష్టమవుతోందని లోకేశ్ అన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రతి ఇంటికీ చేరుకుని ప్రభుత్వ పనితీరును వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఈ కార్యక్రమం నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన పరాకాష్టకు చేరింది

మొదటి పేజి తరువాయి

దాడి చేసిన అధికార పార్టీ వారికి రక్షణ కల్పిస్తూ, బాధితులైన ప్రతిపక్ష నేతలపైనే హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా, పోలీస్ రాజ్యమా లేక జంగిల్ రాజ్యమా అని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. ఆలూరు బీసీ ఎమ్మెల్యే విరూపాక్షిని అర్ధరాత్రి అరెస్ట్ చేసిన తీరుపై జగన్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. "ప్రజలెన్నుకున్న ఎమ్మెల్యే విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా? అర్ధరాత్రి 2:45 గంటలకు వందలాది పోలీసులతో ఇంటిపై దాడి చేసి, తలుపులు బద్దలుకొట్టి అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని జగన్ నిలదీశారు. చిప్పగిరి మండలం నేమకల్లులో టీడీపీ శ్రేణులు తమ పార్టీ నాయకుడి ఇంటిపై దాడి చేయగా, ప్రాణభయంతో ఆ కార్యకర్త ఎమ్మెల్యేకు ఫోన్ చేశాడని జగన్ వివరించారు. బాధితుడికి అండగా నిలబడటానికి వెళ్లిన ఎమ్మెల్యేపైనే టీడీపీ వారు రాళ్లతో దాడి చేశారని, ఈ ఘటనలో ఆయన సోదరుడు గాయపడ్డాడని తెలిపారు. వాస్తవానికి దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాల్సింది పోయి, బాధితుడైన ఎమ్మెల్యేపైనే హత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణమని అన్నారు. అర్ధరాత్రి పోలీసులు జరిపిన దౌర్జన్యం బయటకు రాకూడదనే భయంతోనే ఎమ్మెల్యే ఇంట్లోని సీసీటీవీ హార్డ్‌డిస్క్‌లను తీసుకెళ్లారని, సాక్ష్యాలను కాపాడాల్సిన పోలీసులతోనే సాక్ష్యాలను మాయం చేయిస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదే తరహా రాజకీయ కక్ష సాధింపు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోందని జగన్ విమర్శించారు. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదాన్ని హత్య కేసుగా మార్చి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. గుంటూరు తూర్పు మాజీ ఎమ్మెల్యే షేక్ మహ్మద్ ముస్తఫా, ఆయన కుమారుడిపై కూడా వ్యాపార వివాదాన్ని అడ్డుపెట్టుకుని కిడ్నాప్ కేసు బనాయించారని, పోలీసులకు అప్పగించిన వ్యక్తిని కిడ్నాప్ చేశారని కేసు పెట్టడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ అక్రమ అరెస్టులు, దాడులకు పాల్పడుతున్నారని జగన్ అన్నారు. డీఎస్సీ-2025 అక్రమాలపై సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఎందుకు రాజీనామా చేయడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.9,500 కోట్ల విద్యా, వసతి దీవెన బకాయిలు, నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3 వేల భృతి హామీ ఏమైందని నిలదీశారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ప్రభుత్వం దౌర్జన్యాలకు పాల్పడుతోందన్నారు. "అధికారం, పోలీసు బలం శాశ్వతం కాదు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అర్ధరాత్రి అరెస్టులు చేసినా వైసీపీ వెనక్కి తగ్గదు. బాధితులకు అండగా నిలుస్తూ అరాచక పాలనపై పోరాటం కొనసాగిస్తాం" అని జగన్ స్పష్టం చేశారు.

## 'జంగిల్ రాజ్'ను అంతం చేసి నాగరిక సమాజం నిర్మిస్తున్నాం

మార్కెట్‌లో నెలకొన్న వ్యవస్థాగత లోపాలు, భారీగా పేరుకుపోయిన అమ్ముడుపోని ఇళ్ల వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆయన విశ్లేషించారు. ఆస్తులు కొనుగోలు చేసేటప్పుడు, తమ జీవితకాల సంపాదనను పెట్టుబడిగా పెట్టే ముందు "కూతురికి పెళ్లి సంబంధం చూసినంత" శ్రద్ధ వహించాలని కొనుగోలుదారులకు ఆయన సూచించారు. హైడ్రా కార్యకలాపాలు లేని ఢిల్లీ, విజయవాడ, కరీంనగర్ వంటి నగరాల్లోనూ రియల్ ఎస్టేట్ రంగం మందగించిందని రంగనాథ్ గుర్తుచేశారు. హైదరాబాద్‌లో ప్రస్తుత స్తబ్ధతకు అంతర్జాతీయ, ఆర్థిక కారణాలే ప్రధానమని అన్నారు. "నగరంలో ప్రస్తుతం దాదాపు 3 నుంచి 3.5 లక్షల వరకు ఫ్లాట్లు అమ్ముడుపోకుండా ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కారణంగా ఉద్యోగాల్లో వస్తున్న మార్పులు, అధిక వడ్డీ రేట్ల వల్ల డిమాండ్ పడిపోయింది. చదరపు అడుగుకు రూ.10,000 నుంచి రూ.15,000 వరకు ఉన్న ధరలు సగటు పౌరుడికి అందుబాటులో లేవు" అని ఆయన వివరించారు. ఈ అధిక ధరల వల్ల మధ్యతరగతి కుటుంబాలు 1,200 చదరపు అడుగుల ఫ్లాట్ కోసం రూ.2 కోట్ల వరకు చెల్లించి, 20 ఏళ్ల పాటు ఈఎంఐ ఉచ్చులో చిక్కుకుంటున్నాయని, మార్కెట్‌లో ఈ దిద్దుబాటు ఎప్పటినుంచో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

'జంగిల్ రాజ్'కు ముగింపు, మార్కెట్ పునర్నిర్వచనం

తమ చర్యల వల్ల రియల్ ఎస్టేట్ పరిశ్రమ నాశనమవుతోందన్న వాదనను రంగనాథ్ తోసిపుచ్చారు. తాము పరిశ్రమను నాశనం చేయడం లేదని, చట్టవ్యతిరేక పద్ధతులు, భూకబ్జాలను ఏరివేసి "రియల్ ఎస్టేట్‌ను పునర్నిర్వచిస్తున్నామని" స్పష్టం చేశారు. గతంలో పరిస్థితి ఒక 'జంగిల్ రాజ్'లా ఉండేదని, తమ ప్లాట్ కబ్జాకు గురైందా లేదా దానిపై ఎవరైనా నిర్మాణం చేపట్టారా అని చూసుకోవడానికి ప్రతి రెండు నెలలకోసారి యజమానులు వెళ్లాల్సి వచ్చేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు దాదాపు రూ.1.5 లక్షల కోట్ల విలువైన 3,350 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని, ఈ ప్రభుత్వ ఆస్తులను కాపాడటమే తమ లక్ష్యమని తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఇలాంటి భూములను పేద, మధ్యతరగతి ప్రజల కోసం గృహ నిర్మాణానికి కేటాయించ వచ్చని వెల్లడించారు. కేవలం బిల్డర్ మార్కెటింగ్ బ్రోచర్లు లేదా వారు ఇచ్చే 'లీగల్ వెట్టింగ్' పత్రాలను గుడ్డిగా నమ్మవద్దని కొనుగోలుదారులను రంగనాథ్ హెచ్చరించారు. "కూతురికి పెళ్లి చేసేటప్పుడు అబ్బాయి గుణం, నేపథ్యం గురించి కుటుంబ సభ్యులు ఎంతగానో ఆరా తీస్తారు. మరి కోట్లాది రూపాయలు వెచ్చించి ఆస్తి కొనేటప్పుడు మనం ఎందుకు ఆ పని చేయం?" అని ఆయన ప్రశ్నించారు. వివాదాస్పద భూములకు సైతం న్యాయవాదులు 'క్లియర్' రిపోర్టులు ఇస్తున్నారని, అందుకే కొనుగోలుదారులు క్షేత్రస్థాయిలో స్వయంగా విచారణ చేసుకోవాలని సూచించారు.

ప్రతి కొనుగోలుదారుడు మూడు ముఖ్యమైన విషయాలను తప్పక పరిశీలించాలని ఆయన సూచించారు:

1. హెచ్‌ఎండీఏ లేక్స్ మ్యాప్: కొనే ప్లాట్ చెరువు శిఖం (ఎఫ్‌టీఎల్) లేదా బఫర్ జోన్‌లో ఉందో లేదో సరిచూసుకోవాలి. 2. భువన్ పోర్టల్: ఎన్ఆర్ఎస్‌సీ శాటిలైట్ డేటాతో సరిపోల్చుకుని, అది ప్రభుత్వ భూమి కాదని నిర్ధారించుకోవాలి. 3. స్థానిక విచారణ: స్థానికంగా ఉండే టీ కొట్టు దగ్గర మాట్లాడితే చాలు, అధికారిక పత్రాల్లో లేని ఎన్నో వివాదాల చరిత్ర బయటపడుతుంది.

వందేళ్ల భవిష్యత్తు కోసం..

తమ చర్యలు స్వల్పకాలిక లాభాల కోసం కాదని, నగరం యొక్క దీర్ఘకాలిక మనుగడ కోసమని రంగనాథ్ తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లోని 61% జలాశయాలు ఆక్రమణకు గురయ్యాయని, ఇలాగే వదిలేస్తే భవిష్యత్తులో తీవ్రమైన నీటి కొరత, విషపూరిత భూగర్భ జలాల సమస్యలు తప్పవని హెచ్చరించారు. "మేము నగరాన్ని కాంక్రీట్ శ్మశానంగా మార్చడానికి ఇక్కడ లేము" అని వ్యాఖ్యానించిన ఆయన, సింగపూర్ మాదిరిగా హైదరాబాద్‌ను ఒక నాగరిక సమాజంగా మార్చడమే తమ లక్ష్యమని చెప్పారు. రాబోయే 100 నుంచి 200 ఏళ్ల వరకు ఆస్తులకు భద్రత, పర్యావరణానికి రక్షణ కల్పించడమే తమ అంతిమ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

## రంగం భవిష్యవాణి..
## ప్రాణ నష్టం తప్పదంటూ స్వర్ణలత హెచ్చరిక

సికింద్రాబాద్: మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో కీలక ఘట్టమైన రంగం కార్యక్రమంలో భాగంగా భవిష్యవాణిలో స్వర్ణలత కీలక వ్యాఖ్యలు చేశారు. వర్షాలకు ప్రజలు కొట్టుకుపోతారు.. అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరించారు. ప్రజల తీరుపై అమ్మవారు అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. నా పాదాల కింద నలిపేస్తా అంటూ వ్యాఖ్యలు చేశారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో కీలక ఘట్టమైన రంగం కార్యక్రమం భక్తుల మధ్య ఘనంగా జరిగింది. భవిష్యవాణి వినేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మాతంగి స్వర్ణలత రంగంలోకి వచ్చి అమ్మవారి తరఫున భవిష్యవాణి వినిపించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ.. ప్రజల తీరుపై అమ్మవారు అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. ఏ ప్రమాదాలు వచ్చినా నేను కాపాడుతున్నా.. కానీ మీరు నా మాట వినడం లేదు. వావివరుసలు లేకుండా ఘోరాలు జరుగుతున్నాయని, అలాంటి వారిని వదిలిపెట్టనని పేర్కొన్నారు. అలాంటి వారిని తన పాదాల కింద నలిపేస్తానని అన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలు, అగ్ని ప్రమాదాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాలకు ప్రజలు కొట్టుకుపోతారు.. అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలి అంటూ హెచ్చరించారు. ప్రజలు కళ్లు నెత్తికెక్కి ప్రవర్తిస్తున్నారని, వారి ప్రవర్తన తనకు సంతోషం కలిగించడం లేదని అన్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేస్తామని ఇచ్చిన మాటను కొందరు నిలబెట్టుకోలేదని స్వర్ణలత ప్రస్తావించారు. "మీ ప్రశ్నలకు నేనెందుకు సమాధానం చెప్పాలి.. నేను మిమ్మల్ని కాపాడుతున్నా.. మీరు నా మాట వినడం లేదు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లలను విచ్చలవిడిగా వదిలేస్తున్నారు. నన్ను కంట తడి పెట్టిస్తున్నారు. నన్ను గోరంతా కూడా సంతోష పరచలేదు. నా విగ్రహ ప్రతిష్ట చేస్తే కోరింది బంగారం అవుతుంది. ఆరు నెలలలో నా విగ్రహ ప్రతిష్ట చేయకుంటే.. నా పాదాల కింద నలిపేస్తా' అని అన్నారు. దీంతో, ఏడాదిలో విగ్రహ ప్రతిష్ట చేస్తామని ఆలయ అర్చకులు తెలిపారు.

## గల్ఫ్ ఉద్రిక్తతలు తగ్గడంతో
# పసిడి ధరలు పెరిగే అవకాశం

హైదరాబాద్: భారత బులియన్ మార్కెట్‌లో పసిడి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు తాత్కాలికంగా సద్దుమణగడంతో ఈ వారం బంగారం ధరలు తిరిగి పుంజుకునే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌పై దాడుల విషయంలో అమెరికా వెనక్కి తగ్గడం ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. గత వారం పసిడి ధరల్లో తగ్గుదల నమోదైంది. పది గ్రాముల బంగారంపై సుమారు రూ. 710 మేర ధర తగ్గింది. మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు కూడా స్వల్పంగా క్షీణించాయి. సోమవారం ఉదయం నాటి ధరల ప్రకారం, హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,44,210గా ఉంది. అలాగే, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,32,190గా ఉండగా, 18 క్యారెట్ల ధర రూ. 1,08,150 వద్ద నమోదైంది. తెలంగాణలోని వరంగల్, నిజామాబాద్, ఖమ్మం నగరాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి వంటి ప్రధాన నగరాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,44,600గా ఉండగా, న్యూఢిల్లీలో రూ. 1,44,360 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో హైదరాబాద్ మార్కెట్‌తో సమానమైన ధరలు నమోదయ్యాయి.

## కేరళలో భారీ వర్షాలు.. 9 జిల్లాల్లో స్కూళ్లకు సెలవు,
## రాష్ట్రవ్యాప్తంగా ఎల్లో అలర్ట్

కేరళ : కేరళ రాష్ట్రంలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆదివారం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ నేపథ్యంలో, సోమవారం (ఆగస్టు 3) రాష్ట్రంలోని 9 జిల్లాల్లోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తూ జిల్లా యంత్రాంగాలు ఉత్తర్వులు జారీ చేశాయి. కాసరగోడ్, కన్నూర్, కోజికోడ్, వయనాడ్, మలప్పురం, త్రిసూర్, ఇడుక్కి, కొట్టాయం, పత్తనంతిట్ట జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. అలప్పుళ జిల్లాలో ప్రస్తుతం సహాయక శిబిరాలుగా కొనసాగుతున్న పాఠశాలలు, కళాశాలలకు సెలవు ఇచ్చారు. అదేవిధంగా, వరద ప్రభావిత ప్రాంతాలైన చెంగన్నూర్, కుట్టనాడ్ తాలూకాల్లోని పాఠశాలలు, కళాశాలలు, వృత్తి విద్యా సంస్థలు (ప్రొఫెషనల్ కాలేజీలు), అంగన్‌వాడీలు, ట్యూషన్ సెంటర్లకు కూడా సెలవు ప్రకటించారు. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) రాష్ట్రంలోని మొత్తం 14 జిల్లాలకు సోమవారం 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. దీని ప్రకారం, రాబోయే 24 గంటల్లో కొన్ని చోట్ల 7 నుంచి 11 సెంటీమీటర్ల మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. నదుల నీటిమట్టాలను, కొండ ప్రాంతాల్లోని పరిస్థితులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని అధికారులు సూచించారు. విపత్తు నిర్వహణ బృందాలను కూడా ప్రభుత్వం అప్రమత్తం చేసింది.

## గ్రాడ్యుయేట్, గవర్నర్ కోటా
## ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలపై కాంగ్రెస్ కసరత్తు

హైదరాబాద్: శాసనమండలి సభ్యుల (ఎమ్మెల్సీ) ఎంపికపై అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. నవంబర్‌లో ఖాళీ కానున్న మూడు గవర్నర్ కోటా స్థానాలు, వచ్చే ఏడాది మార్చిలో జరిగే రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన టీపీసీసీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయా స్థానాల్లో అభ్యర్థిత్వాలు, అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రాథమికంగా చర్చించారు. అసెంబ్లీ ఎన్నికలకు రెండేళ్ల కంటే తక్కువ సమయం ఉండగా వచ్చే మార్చిలో జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని నిర్ణయించారు. అందులో భాగంగానే ఆయా స్థానాల అభ్యర్థిత్వాలపై వ్యూహాత్మకంగా వ్యవహరించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నల్లగొండ--ఖమ్మం--వరంగల్, హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలకు వచ్చే మార్చిలోపు ఎన్నికలు జరగాల్సి ఉంది. ప్రస్తుతం ఈ పట్టభద్రుల స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వాణీదేవి, తీన్మార్ మల్లన్న పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో ఈ ఏడాది నవంబర్‌లోనే ఓటరు నమోదు నోటిఫికేషన్ వస్తుందని రాజకీయ వర్గాల అంచనా. అప్పటి నుంచే ఓటర్ల నమోదు హడావుడి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాలకు పదిమందికిపైగా ఆశావహులు టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ స్థానానికి టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనతోపాటు ఉపాధ్యాయ సంఘాల నేత, టీపీసీసీ అధికార ప్రతినిధి జి. హర్షవర్ధన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీశ్ యాదవ్‌తోపాటు పలు విద్యాసంస్థల అధినేతలు కూడా పోటీ పడుతున్నారు. ఇక నల్లగొండ--ఖమ్మం--వరంగల్ స్థానం నుంచి తెలంగాణా డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనతోపాటు ఖమ్మం జిల్లా యువనేత డాక్టర్ జి.లోకేశ్ యాదవ్, వరంగల్ జిల్లాకు చెందిన దొమ్మాటి సాంబయ్య, నమిండ్ల శ్రీనివాస్, కాశీరాం నాయక్, నల్లగొండ నుంచి చనగాని దయాకర్ కూడా టికెట్ ఆశిస్తున్నారు. వీరిలో ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపై త్వరలోనే పూర్తిస్థాయి కసరత్తు ప్రారంభమవుతుందని టీపీసీసీ వర్గాలు చెబుతున్నాయి. గవర్నర్ కోటా కింద ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీలు గోరటి వెంకన్న, బొగ్గారపు దయానంద్, బస్వరాజు సారయ్యల పదవీకాలం నవంబర్‌లో ముగియనుంది. ఎస్సీ, ఓసీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురి పదవీ విరమణతో ఖాళీ కానున్న స్థానాలకు అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయాన్ని పాటించాలని అధిష్టానం భావిస్తోంది. ఇందులో రెండు స్థానాలు బీసీలకు, ఒకటి ఎస్సీలకు ఇవ్వాలనేది ఆ పార్టీ నేతల ఆలోచనగా కనిపిస్తోంది. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి?చన తర్వాత గౌడ, ముస్లిం, మాల, వెలమ, లంబాడీ, ఎంబీసీ సామాజిక వర్గాలకు ఎమ్మెల్సీలుగా అవకాశమిచ్చింది. అందువల్ల నేపథ్యంలో ఈసారి మున్నూరుకాపు, యాదవ, పద్మశాలి, ముదిరాజ్, మాదిగ సామాజిక వర్గాలకు చెందిన నేతల పేర్లను పరిశీలించే అవకాశాలున్నాయి. ఒకవేళ ఓసీలకు ఇవ్వాల్సి వస్తే వైశ్య, బ్రాహ్మణ, కమ్మ సామాజిక వర్గాలకు అవకాశం లభించనుంది. ఇదిలాఉండగా, దేశవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఈసారి యువతకు అవకాశాలు కలి?పస్తారని, రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు ఓసీలకు కేటాయిస్తారని, గవర్నర్ కోటాలో బీసీ, ఎస్సీలకు అవకాశమిస్తారనే మరో చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతుండటం గమనార్హం.

## హాలహర్వి మండల నూతన ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



శివసూర్య న్యూస్ :-ఆగస్టు 3హాలహర్వి మండల కేంద్రం లో కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ బిలెహాల్. భాస్కర్ శెట్టి మరియు ఎమ్మిగనూరుఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ ప్రతాప్ శ్రీకాంత్ మరియు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహిళ సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి బిలెహాల్ లత మరి శ్రీమతి ప్రతాప్



గౌరీ జాయింట్ సెక్రటరి విరందరి ఆధ్వర్యంలో ఈరోజు హాలహర్వి పట్టణ ఆర్యవైశ్యుల ఐక్యత, అభివృద్ధి మరియు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో హాలహర్వి మండల నూతన ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ, వాసవీ మాత ఆశీస్సులతో సంఘాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు సభ్యులందరూ ఐకమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్య, సేవా కార్యక్రమాలు, యువత ప్రోత్సాహం, సామాజిక సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఇల్లూరు. శ్రీధర్ శెట్టి , ఉపాధ్యక్షులు. చిన్నరంగయ్య శెట్టి మరియు గురురాజ్ శెట్టి , కార్యదర్శి పుల్లయ్య శెట్టి , కోశాధికారి నాగభూషణం శెట్టి మరియు కార్యవర్గ సభ్యులను సంఘ పెద్దలు, ఆర్యవైశ్య బంధువులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హాలహర్వి మండలానికి చెందిన ఆర్యవైశ్య బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి తమ సంపూర్ణ సహకారాన్ని ప్రకటించారు.

## అభివృద్ధి పై చర్చకు సిద్ధం - కాశీంవలి, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నందవరం మండలం.



నందవరం,శివసూర్య,ఆగష్టు 03: ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి పై చర్చకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని నందవరం మండల తెదేపా అధ్యక్షుడు కాశీంవలి అన్నారు. సోమవారం వారు మండల పార్టీ కార్యాలయంలో తెదేపా నేతలతో కలసి విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పరిపాలన లో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి చేసిన అభివృద్ధి పనులు మేము చెప్పుకుంటే ఎమ్మిగనూరు వైసీపీ పార్టీ అధ్యక్షుడు బిఆర్ బసిరెడ్డి అభివృద్ధి అభివృద్ధి చెప్పుకుంటారు ఎక్కడ అభివృద్ధి జరగలేదు,వైసీపీ హయాంలో అభివృద్ధి జరిగిందని చర్చకు రావాలని తెలిపారు.దానికి మేము సిద్ధంగా ఉన్నామని కాశీంవలి సవాల్ విసిరారు.. పూలచింత నుండి నాగలదిన్నె రోడ్డు వరకు,కనకవీడు పేటా బీటీ రోడ్లు వేసిన ఘనత ఎమ్మెల్యే బీవీ కె దక్కిందన్నారు.అలాగే ఎమ్మెల్యే అభివృద్ధి నిధులు కింద మండలం నందు ఆయా గ్రామాల్లో కోటి యాభై లక్షలతో సిసి రోడ్డులు,ఎన్ఆర్ఈజీఎస్ కింద ఐదు కోట్ల ఎనభై లక్షలతో సిసి రోడ్లు,అలాగే ఎమ్మెల్యే బీవీ ముగతి నుండి నాగలదిన్నె వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి ఐదు కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.కనకవీడు తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎనభై ఒక లక్షలు నిధులు మంజూరు.ఇబ్రహీంపురం గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు కోటి ఇరవై తొమ్మిది లక్షలు నిధులు ప్రభుత్వంతో మంజూరు చేయించిన ఘనత బీవీ జయనాగేశ్వరరెడ్డి దే అన్నారు.గురురాఘవేంద్ర ప్రాజెక్ట్ రూపకర్త మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి ని నాడు చెన్నకేశవరెడ్డి సంతకూల్లూరులో సంత జరిగేది ఎన్నడు-గురురాఘవేంద్ర ప్రాజెక్ట్ వచ్చింది కూడా కల అని విమర్శించారు.కానీ ప్రాజెక్ట్ ను తీసుకొని వచ్చి గురురావేంద్ర ఎత్తిపోత్తల ద్వారా ఉమ్మడి ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని కోసిగి,మంత్రాలయం, నందవరం, ఎమ్మిగనూరు రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించిన ఘనత బీవీ కుటుంబానికి దక్కింది.ఇలా అభివృద్ధి అంటే బీవీ కుటుంబం తర్వాతే ఎవరైనా అని గుర్తించుకోవాలి.వైసీపీ రాజకీయ ఉనికి కోసమే ఎమ్మెల్యే బీవీ పై ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కురువ వీరేష్,మైనారిటీ తెదేపా సీనియర్ నేత జబ్బార్,వడ్డే గోపాల్,మల్లికార్జున గౌడ్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## నవబృందావన గడ్డెలో శ్రీ జయతీర్థుల మధ్యారాధన వేడుకలు



మంత్రాలయం,శివసూర్య, ఆగస్టు 3:మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైన శ్రీ జయతీర్థ గురు సార్వభౌముల మధ్యారాధనను నవబృందావన గడ్డెపై పీఠాధిపతి శ్రీ సుబుధేంద్రతీర్థ స్వామీజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయతీర్థుల మూల బృందావనానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు, శిష్యులకు తప్తముద్ర ధారణ చేశారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీమన్ మూల రామచంద్రుడికి బ్రహ్మకర్చిత పూజలు గావించారు. ఈ సందర్భంగా శ్రీమతం పీఠాధిపతి జయతీర్థుల మహిమ, భక్తి ప్రాముఖ్యత గురించి భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. అనంతరం జయతీర్థుల బృందావనానికి మహా మంగళహారతి సమర్పించి, భక్తులకు ఫల మంత్రాక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నదానం కూడా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భజన మండలి సభ్యులు, భక్తులు, శిష్యులు పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించారు.

## బెలగల్ కరువు మండలంగా ప్రకటించాలి రైతు బ్యాంకు రుణాలు, విద్యార్థుల అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలి




సి బెళగల్,శివసూర్య, ఆగస్టు 3: వర్షాలు తక్కువ పడడంతో రైతులు వేసిన పంటలు ఎండిపోయాయని ప్రభుత్వం వెంటనే బెలగల్ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని సిపిఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి , లిసిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు బి రాజు మాట్లాడుతూ జూన్ ఖరీఫ్ పంటలు వేసిన సకాలంలో వర్షాలు రాకపోవడంతో వేరుశనగ కంది పత్తి ఆముదాలు సద్దలు, జొన్నలు వేసిన పంటలు ఎండిపోయాయని కొన్ని అసలే మొలకెత్తలేదు. రైతులు బ్యాంకు రుణాలతో పంటలు వేసిన నష్టపోయిన నేపథ్యంలో పంట రుణాలన్నీ మాఫీ చేసి రైతులకు నష్టపరహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంకులో ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలు రైతులతో వివిధ పంటలకు ఇన్సూరెన్స్ డబ్బులు కట్టించుకుంటున్నారని రైతుల్లో గందరగోళం ఏర్పడుతుందని ప్రభుత్వం ఒక స్పష్టమైన హామీ ద్వారా ఇన్సూరెన్స్ కట్టించుకోవాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు ప్రత్యేకంగా విబిజి రాంజీ పథకం కింద పనులు కల్పించి ఆదుకోవాలని నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. కర్నూలు జిల్లాలో కరువు ప్రాంతంగా ప్రకటించడంతోపాటు ఈ ప్రాంత రైతులందరికీ కరువు పింఛన్లు కరువు నిత్యవసర సరుకులు అందించడంతోపాటు విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పశువులకు పశుగ్రాసం పంపిణీ చేయాలి తీవ్ర కరువు వచ్చిన నేపథ్యంలో వేసిన పంటలు పండకపోవడం కనీసం పశువులకు పశుగ్రాహం కూడా దొరకడం లేదని, ప్రభుత్వం ఆలోచించి రైతులకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలని కోరారు. కరువు పరిస్థితులు నేపథ్యంలో రైతులు వ్యవసాయ కూలీలు వలస వెళ్తున్న నేపథ్యంలో ప్రత్యేకంగా కరువు ప్రాంతాలపై వలసల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 3/8/26 లి బెలగల్ కరువు మండలంగా ప్రకటించాలి రైతు బ్యాంకు రుణాలు, విద్యార్థుల అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలి వర్షాలు తక్కువ పడడంతో రైతులు వేసిన పంటలు ఎండిపోయాయని ప్రభుత్వం వెంటనే బెలగల్ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని సిపిఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి , లిసిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు బి రాజు మాట్లాడుతూ జూన్ ఖరీఫ్ పంటలు వేసిన సకాలంలో వర్షాలు రాకపోవడంతో వేరుశనగ కంది పత్తి ఆముదాలు సద్దలు, జొన్నలు వేసిన పంటలు ఎండిపోయాయని కొన్ని అసలే మొలకెత్తలేదు. రైతులు బ్యాంకు రుణాలతో పంటలు వేసిన నష్టపోయిన నేపథ్యంలో పంట రుణాలన్నీ మాఫీ చేసి రైతులకు నష్టపరహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంకులో ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలు రైతులతో వివిధ పంటలకు ఇన్సూరెన్స్ డబ్బులు కట్టించుకుంటున్నారని రైతుల్లో గందరగోళం ఏర్పడుతుందని ప్రభుత్వం ఒక స్పష్టమైన హామీ ద్వారా ఇన్సూరెన్స్ కట్టించుకోవాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు ప్రత్యేకంగా విబిజి రాంజీ పథకం కింద పనులు కల్పించి ఆదుకోవాలని నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. కర్నూలు జిల్లాలో కరువు ప్రాంతంగా ప్రకటించడంతోపాటు ఈ ప్రాంత రైతులందరికీ కరువు పింఛన్లు కరువు నిత్యవసర సరుకులు అందించడంతోపాటు విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పశువులకు పశుగ్రాసం పంపిణీ చేయాలి తీవ్ర కరువు వచ్చిన నేపథ్యంలో వేసిన పంటలు పండకపోవడం కనీసం పశువులకు పశుగ్రాహం కూడా దొరకడం లేదని, ప్రభుత్వం ఆలోచించి రైతులకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలని కోరారు. కరువు పరిస్థితులు నేపథ్యంలో రైతులు వ్యవసాయ కూలీలు వలస వెళ్తున్న నేపథ్యంలో ప్రత్యేకంగా కరువు ప్రాంతాలపై వలసల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసహాయ కార్యదర్శి శేష నడిపే నాగన్న పాకిరన్న మునిస్వామీ బజారప్ప రామచంద్ర రగన్న గౌగట్ల శ్రీనివాస్ రైతులు తదితరుల పాల్గొన్నారు

## ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి - మాధవరంలో డా. సురేశ్



మంత్రాలయం,శివసూర్య, ఆగస్టు 3: "ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని మెడికల్ ఆఫీసర్ డా. సురేశ్ అన్నారు. ప్రభుత్వ సంచార చికిత్స కార్యక్రమంలో భాగంగా మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య సిబ్బంది బీపీ, షుగర్ టెస్టులు చేసి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు చేసి పోషకాహారం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు ఇచ్చారు. టీనేజ్ గర్భధారణ వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యానికి కలిగే నష్టాలపై యువతులకు అవగాహన కల్పించారు. సరైన వయసులో వివాహం చేసుకోవడం, పోషకాహారం ప్రాముఖ్యతను వైద్యులు వివరించారు. కార్యక్రమంలో వందలాది మంది గ్రామస్తులు పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బేటి బచావో బేటి పడావో



సి బెలగల్, శివసూర్య, ఆగస్టు 3: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమును సోమవారం సి.బెళగల్ అంగన్వాడి సెంటర్ -6 నందు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమమును మహిళా శిశు సంక్షేమ శాఖ కోడుమూరు ప్రాజెక్టు అధికారిణి వరలక్ష్మి దేవి ఆధ్వర్యంలో సి




బెళగల్ సెక్టర్ ఐసిడిఎస్ జరీనాభాను నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని అంగనవాడి టీచర్లు పాల్గొన్నారు, మరియు సి.బెళగల్ అంగన్వాడి సెంటర్- 6 వ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన మరియు ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా భాను మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బాలిక విద్యను ప్రోత్సహించడంతోపాటు లింగ వివక్షను రూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని హర్యానా రాష్ట్రంలో జనవరి 22 -2015 న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ




ప్రారంభించారు మరియు బేటి పచావో బేటి పడావో అనగా ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అని అర్థమని తెలియజేస్తూ లింగ వివక్షతను రూపుమాపుతూ బాలికల హక్కులు విద్య ను అందిస్తూ మహిళా సాధికారతను ప్రోత్సహించడం అని తెలియజేశారు మరియు సి.బెళగల్ అంగన్వాడి సెంటర్ -6 నందు తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు పుట్టినప్పటి నుండే తల్లి పాలు ఇవ్వాలి ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు పోషక ఆహారాన్ని అందించాలని ప్రతిజ్ఞ చేయించారు .

## "చలో సీతంపేట -- కొండ మల్లెల" ఆదివాసీల దద్దరిల్లిన మహా ర్యాలీ





మెళియాపుట్టి, శివ సూర్య ,ఆగస్టు 03 : మెళియాపుట్టి : ఆదివాసీల రాజ్యాంగ బద్ధ హక్కులు, భూమి, ఉద్యోగాలు, విద్య, జీవన హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించిన "చలో సీతంపేట -- కొండ మల్లెల" ఆదివాసీ మహా ర్యాలీ వేలాది మంది ఆదివాసీల తో విజయవంతమైంది. ఈ సందర్భంగా మాజీ న్యాయమూర్తి జడ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ...., స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాలు దాటినా ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన చట్టాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో వారు తమ హక్కులు కోల్పోయి అభివృద్ధికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. 1/70 చట్టానికి సంపూర్ణ రక్షణ కల్పించాలని, సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని కోరారు. అలాగే జి ఓ ఎం ఎస్ నెంబర్.3 స్థానంలో కొత్త చట్టం తీసుకురావాలని, మెగా డీఎస్సీ -2025 లో జనరల్ లో కలిపిన గిరిజన సంక్షేమ శాఖ పోస్టులను రద్దు చేసి అర్హులైన ఆదివాసీల తోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ర్యాలీలో పాల్గొన్న నాయకులు, ఆదివాసీల భూములు, ఉద్యోగాలు, విద్యా హక్కులు, ఐదవ షెడ్యూల్ రక్షణ కోసం న్యాయపోరాటంతో పాటు రాజ్యాంగబద్ధ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు.ఈ మహా ర్యాలీలో ఆదివాసీ సేన, ఆదివాసీ (గిరిజన) చైతన్య వేదిక, ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్, సీతంపేట ఏ జె ఏ సి శ్రీకాకుళం, ఆదివాసీ వికాస పరిషత్, తదితర ఆదివాసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.

## కలియుగ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే ఎంజీఆర్



మెళియాపుట్టి, శివ సూర్య ఆగస్టు 03: పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు తిరుమల తిరుపతి దేవస్థానంలో కలియుగ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్న సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులకు శరవాణి ద్వారా మాట్లాడుతూ.... భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం విజయవంతం అయినందుకు, ఉత్తరాంధ్రకు రెక్కలు వచ్చాయి అనే ఆనందంతో ఉత్తరాంధ్ర ప్రజలకు అభివృద్ధి బాటలో దారి చూపించిన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ... ఈ కార్యక్రమం 100 శాతం సక్సెస్ అయినందుకు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నానని తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో ప్రజలు, రైతులు, వ్యాపారస్తులు అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వెంకటేశ్వరస్వామిని ప్రార్థించారు.

## సమీకృత సాంఘిక సంక్షేమ బాలుర హాస్టన్ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పుల్లయ్య తనిఖీ

-- మా హాస్టల్ లో టిఫిన్ సరిగా పెట్టట్లేదు సార్ ఫిర్యాదు చేసిన విద్యార్థులు

-- హాస్టల్లో లోపాలను గుర్తించిన ఎంపీడీవో పుల్లయ్య

-- వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీడీవో పుల్లయ్య



నందవరం,శివసూర్య,ఆగస్టు 3: మండల కేంద్రంలో సోమవారం సాయంకాలం సమీకృత సాంఘిక సంక్షేమ బాలుర హాస్టన్ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పుల్లయ్య తనిఖీ చేపట్టారు ఈ బాలుర హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం వసతి గురించి విద్యార్థులను అడగగా మా హాస్టల్ లో ఉదయం, టిఫిన్ సరిగా పెట్టడం లేదు అది కూడా సరిగా ఉడకకుండానే పెడుతున్నారని అలాగే చికెన్ రెండు ముక్కలే వేస్తున్నారని ఎంపీడీవో పుల్లయ్య కు విద్యార్థులు చెప్పుకున్నారు. ఎంపీడీవో పుల్లయ్య స్పందించి హాస్టల్ లో తనకి చేపట్టారు.హాస్టల్ రూమ్స్ లో సౌకర్యాలు, టాయిలెట్లు మరియు వాష్ రూమ్ పనితీరును పరిశీలించి కొన్ని సమస్యలు గుర్తించడం జరిగింది. ఫ్యాన్లు, లైట్లు సరైన విధంగా వెలిగేలా చూడాలని హాస్టల్ బయట ఉన్న గార్బేజిని వెంటనే తొలగించాలని మరియు కిటికీలకు మస్కిటో మెస్సును త్వరగా వేపించాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ను ఆదేశించడమైనది. విద్యార్థుల సూచన మేరకు టిఫిన్స్ క్వాలిటీగా తయారు చేయాలని, వారానికి మూడుసార్లు చికెన్ ప్రభుత్వం నిర్దేశించిన మేర పరిమాణంలో అందించాలని హెడ్ ఎకీశీని కు తెలుపడమైనది. మెనూ ప్రకారము వండిన వంటలను పరిశీలించి స్నాక్స్, మీల్స్ ను విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, సబ్జెక్ట్స్ సంబంధించిన సందేహాలను స్టడీ అవర్లో నివృత్తి చేయాలని ట్యూటర్స్ కు మార్గనే దేశం చేయడమైనది. ఇందు వెంట డిప్యూటీ ఎంపీడీవో సందీప్, హాస్టల్ వార్డెన్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.





## నిద్ర వ్యవస్థలో ఆర్ అండ్ బి అధికారులు



నందవరం, శివసూర్య, ఆగస్టు 3:మండలకేంద్రంయైన నందవరం లోని ప్రధానరహదారి విషయంలో నిద్ర వ్యవస్థలో ఉన్న అర్ అండ్ బి అధికారులు...కూటమి ప్రభుత్వాన్ని అబాసులపాలు చేస్తున్న అర్ అండ్ బి అధికారులు...చూసి ఆవేదన వ్యక్తం చేశారు అలాగేనందవరం రహదారుల దుస్థితిపై గురురాజ్ దేశాయ్ అధికారులమీద ఆగ్రహం వ్యక్తం చెసారు.తక్షణ మరమ్మతులకు గాను తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.భారతీయ జనతా పార్టి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమంలో భాగంగా



జిల్లా కో-కన్వీనర్ గురురాజ్ దేశాయ్ నందవరం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా నందవరం ప్రధాన రహదారిని పరిశీలించిన ఆయన, రోడ్డు గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు...గత సంవత్సరంలో కూటమి ప్రభుత్వ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు రాష్ట్రంలో రహదారుల తక్షణ మరమ్మతులకు గాను గుంతల పూడికలు కొరకు దాదాపుగా 800 కోట్ల రూపాయల నిదులు విడుదల చెయ్యడం జరిగింది.ఇందులో బాగంగా నందవరం మండలానికి కేటాయించిన నిదులు ఏవి? ఆ నిదులు ఏమయినాయి?అదికారులు ప్రక్కదారి పట్టించారా?ఇంతలా రోడ్లు సంవత్సరాలుగా దెబ్బతిన్నా కూడా అర్ అండ్ బి అధికారులు పట్టించుకోరా? ప్రజల బద్రత మీకు అవసరంలేదా?కొత్త రోడ్లు వేయకపోయినా కూడా కనీసం వచ్చిన నిదులతో రోడ్లమీద కనబడుచున్న గుంతలు పూడ్చాలని అధికారులను డిమాండ్ చేశారు.మన ప్రియతమ గౌరవ ప్రధానమంత్రివర్యులు నరెంద్ర మోడి మన రాష్ట్రానికి ఎన్నో నిధులను అభివృద్ధి పనుల కోసం కేటాయించారని అందులొ బాగంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా ఎన్నో నిదులను అభివృద్ధి పనులకోసం కేటాయిస్తోంది కానీ అధికారుల నిర్లక్షం వలన కూటమి ప్రభుత్వం అబాసులపాలు అవడానికి ప్రజలలో విశ్వాసం కోల్పోవడానికి కారణమౌతున్నారని అవేదన వ్యక్తం చెసారు.అర్ అండ్ బి అధికారులు నందవరం మండలానికి కేటాయించిన రొడ్ల గుంతలు పూడికలకు సంబందించిన నిదులను కర్చుపెట్టి తక్షణమే నందవరం మండలానికి సంబందించిన ప్రధాన రహదారిని మరమ్మత్తులు చేసి ప్రజలు తరచూ ప్రమాదానికి గురికాకుండా చూడాలని అధికారులను డిమాండ్ చెసారు. లేనిపక్షంలో గౌరవ లోకాయుక్తలో సంబందిత అధికారులమీద కేసులు పెడతామని తెలియచేశారు.ఈ విషయంలొ ప్రజలు సంబందిత అదికారులు మీద తిరగబడకముందే తక్షణచర్యలు తీసుకుని రోడ్లమరమ్మత్తులు చేయించాలని తెలియచేశారు.ఇదే ప్రదాన రహదారి మీద ప్రతిరోజు మండల అదికారులు తమ విధులనిమిత్తం ప్రయాణంచేస్తున్నారు కానీ ఎవరికి ఈ ప్రదాన రహదారి బాగుచేయించాలనే అలోచన కానీ పై అదికారులకు తెలియచేసి బాగుచేయించే పని చెయ్యలేదని ఆవేదన వ్యక్తం చెసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు నీూజ కాలవ చైర్మన్ రామన్న గౌడు గారు, బిజెపి సినియర్ నాయకులు కె శివ, డానియల్, ఆదిఆంధ్ర పాఠశాల చైర్మన్ పి శివ, బిజెపి మైనారిటి నాయకులు కాసిం, పొంపయ్య, బిజెపి సొషల్ మీడియ కన్వినర్ దండు వీరేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిబంధనలు కు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న గుడ్షేపేర్డ్ స్కూల్ ని సిజ్ చేయాలి

**ఆదోని ఆర్డిఓకు వినతిపత్రం అందచేసిన ఆర్ పి ఎస్ ఎఫ్, పి ఆర్ ఎస్ వై ఎఫ్ నాయకులు**



ఎమ్మిగనూరు, శివసూర్య, ఆగస్టు 3:ఎమ్మిగనూరు లో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న గుడ్ షెఫర్డ్ పాఠశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈరోజు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం పీజీఆర్ఎస్ లో ఆర్డీవో కు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిది పి ఆర్ ఎస్ వై ఎఫ్ జిల్లా కన్వీనర్ రఘునాథ్ మాట్లాడుతూఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి గుడ్ షెఫర్డ్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు, డొనేషన్లు, దీనికి అదనంగా బుక్స్ ఫీజ్ అని పరీక్షల ఫీజు అని వివిధ రకాల ఫీజులతో కలిపి తల్లిదండ్రులను ముక్క పిండి వసూలు చేయడం జరుగుతుంది అని అలాగే అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులు వారి పిల్లలకు ఎంట్రన్స్ టెస్టులు నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారికి మాత్రమే సీట్లు కేటాయిస్తూనారనీ విద్యార్థుల భవిష్యత్తు ను పాఠశాల యాజమాన్యాలు ఎలా నిర్ణయిస్తాయని వారు ప్రశ్నించారు అంతేకాకుండా పాఠశాలను ప్రారంభించి సుమారు 20 సంవత్సరాలకు పైగా నడపడం జరుగుతుంది అప్పటినుండి ఇప్పటివరకు కూడా అదే రేకుల షెడ్లలోనే విద్యార్థులను కూర్చోబెట్టడం దారుణమని విద్యార్థులకు అవసరమైన శాశ్వత భవనాలు మరియు ఇతర మౌలిక వసతులు తగిన స్థాయిలో లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు వర్షాకాలంలో పాఠశాల ప్రాంగణమంతా నీటితో నిండిపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది వారి భద్రతతో పాటు విద్యాభ్యాసంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోంది కావున వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపించి, పాఠశాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

## హాలహర్వి మండలాన్ని కరువు మండలంగా గుర్తించాలని......ఏపీ రైతు సంఘం డిమాండ్



శివసూర్య న్యూస్ :- 3 ఆగస్ట్ హాలహర్వి హాలహర్వి మండలాన్ని కరువు మండలంగా గుర్తించి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి హనుమంతు అన్నారు ఆలూరు, హాలహర్వి మండల కార్యదర్శి లు ఈరన్న, ధనుంజయ్ డిమాండ్ చేశారు సోమవారం హాలహర్వి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ జిల్లాలోనే హాలహర్వి మండలం నిత్యం కరువు కాటకాలకు గురి అవుతూ అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉందని అన్నారు ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడిచిన సరైన వర్షాలు లేక ఖరీఫ్



లో వేసిన కంది పత్తి పంటలు ఎండిపోతున్నాయని కనీసం పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని అన్నారు తొలకరి వర్షాలతో రైతులు మంచి పంట వస్తుందని కంది పంటను విస్తారంగా వేస్తే ఒకవైపున కరువు మరో వైపున జింకలు విస్తారంగా పంటలను సర్వనాశనం చేస్తున్నాయని అన్నారు ప్రభుత్వం కరువు రైతాంగాన్ని ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు ఖరీఫ్ లో వేసిన ప్రతి రైతుకు ఎకరాకు 25000 చొప్పున పంట నష్టపరిహారం ఇచ్చి, బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని కొత్త రుణాలు ఇవ్వాలని ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి పప్పు శనగ సన్ఫ్లవర్ విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు,అనంతరం తాసిల్దార్ ఓంకారేశ్వర ప్రసాద్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం బాలరాజు,పరమేష్ గౌడ్,రామాంజనేయులు,రామదాసు, ఉరుకుందప్ప, కేదార్నాథ్ రెడ్డి విరుపాక్షి మహేందర్ బసవరాజు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారుఅభివందనాలతోపి హనుమంతురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడువై ధనంజయ్రైతు సంఘం మండల కార్యదర్శి హాలహరి వి

## డిఎస్సీ అక్రమాల పై సీబిఐతో విచారణ జరపాలి: ప్రదీప్ రెడ్డి




మంత్రాలయం,శివసూర్య, ఆగస్టు 3:డిఎస్సీ లో జరిగిన అక్రమాలపై సీబిఐతో విచారణ జరపాలని వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి డిమాండ్ చేశారు.... సోమవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి లో టౌన్ హాల్ మీటింగ్ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ డిఎస్సీ అక్రమాలపై వైఎస్సార్సీపీ పోరాటం లో భాగంగా 6 నుంచి 9 వరకు నియోజకవర్గాల్లో రిలే నిరాహార దీక్షలు, 10 వ తేదిన నియోజకవర్గం కేంద్రం లో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ కార్యక్రమాలు ఉంటాయని కావున ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు... ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి కాకుండా వైఎస్సార్సీపీ నేత ల పై అక్రమ కేసులు పెట్టడం సరికాదని హెచ్చరించారు.... ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు / ఆదోని అసెంబ్లీ పరిశీలకులు ఆర్. పురుషోత్తం రెడ్డి, వైఎస్సార్సీపీ నేత లు సి. వి. విశ్వనాథ్ రెడ్డి, మురళీ మోహన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ప్రహ్లద స్వామి తో పాటు ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి - సిపిఐ ధర్నా



మంత్రాలయం,శివసూర్య, ఆగస్టు 3:మంత్రాలయం కర్నూలు జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మంత్రాలయం మండల సమితి ఆధ్వర్యంలో నేడు స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తదనంతరం ఎమ్మార్వో కే. రమాదేవికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా కార్యవర్గ సభ్యులు జి. భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కురిసిన అరకొర వర్షాలకు కర్నూలు జిల్లాలో రైతులు లక్షలాది ఎకరాల్లో పత్తి, కంది, వేరుశనగ, ఉల్లి, అలసంద, జొన్న, సజ్జ పంటలు వేశారని, కానీ విత్తనం వేసిన తర్వాత గత రెండు నెలల నుండి తీవ్ర వర్షాభావం వల్ల వేసిన పంటలు మొలక దశలోనే వాడిపోయి ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వర్షాలు పడినా పంటలు పండే పరిస్థితి లేదని, రైతులు పంటలు వేయడానికి ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర, బ్యాంకుల్లో రుణాలు తీసుకుని, విత్తనాలు, ఎరువులు, సాగు ఖర్చుల కోసం విపరీతంగా పెట్టుబడులు పెట్టి నష్టపోయారని తెలిపారు. ఆగస్టు 1వ తేదీన సిపిఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పర్యటించి పంటలు పరిశీలించగా జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు.తక్షణమే రైతులను ఆదుకోవాలని, కర్నూలు జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని, పంట వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50,000 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను 2 లక్షల వరకు మాఫీ చేయాలని, రైతులు ప్రభుత్వానికి చెల్లించిన ప్రీమియం డబ్బులు తిరిగి చెల్లించి ఉచిత పంటల బీమా అమలు చేయాలని కోరారు. అలాగే రైతులు, పేదలకు కరువు నివారణ చర్యల్లో భాగంగా పిడిఎస్ ద్వారా 10 రకాల వస్తువులు ఉచితంగా పంపిణీ చేయాలని, పశువులకు ఉచితంగా పశుగ్రాసం మంజూరు చేయాలని, ప్రత్యామ్నాయ పంటలకు రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలని, కరువు బాధిత ప్రతి రైతుకు 10 నెలల పాటు నెలకు 20,000 కరువు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ రైతు సంఘం ఆగస్టు 3వ తేదీన జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దారు కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి గాబ్రియేలు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిలు మణికంఠ, కేశవ్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కే. చిన్న, ఉపాధ్యక్షులు ఎం. విజయ్, పట్టణ నాయకులు చిన్నరాజు, మురళి, బోయాజ్, స్థానిక రైతులు వనికే. నాగరాజు, మండలాల బాధిత రైతులు పాల్గొన్నారు.

## 'రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం' ఇంటింటికీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న జి వెంకటరామిరెడ్డి





నందవరం, శివసూర్య,ఆగస్టు 3:నందవరం మండలం పరిధిలోని సోముల గూడూరు గ్రామంలో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం' ఇంటింటికీ ప్రచార కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు జి వెంకటరామిరెడ్డి సోమవారం పాల్గొన్నారు.మొదటగా గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి పాల్గొని, కుటుంబ సభ్యులను కలుసుకుని వారి క్షేమసమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం సోమల గూడూరు గ్రామం లోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సూపర్ సిక్స్ హామీలు, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, దీపం పథకం, స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, ఉపాధి కల్పన కోసం నిర్వహిస్తున్న జాబ్ మేళాలు వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా వార్డులో జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, స్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణం, వీధి దీపాలు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను మండల టిడిపి నాయకుడు జి వెంకటరామిరెడ్డి పరిశీలించారు. ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించే దిశగా అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి



సంక్షేమ పథకం అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా, అలాగే ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, రామలింగారెడ్డి, కే వెంకటరామిరెడ్డి, చంద్ర, మునుస్వామి, కడియాల పెద్దయ్య, తెలుగు వీరేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం ఆర్టీసీ బస్టాండ్‌లో సెల్‌ఫోన్లు చోరీ చేసిన వ్యక్తి పట్టివేత

కళ్యాణదుర్గం గోవిందు ఆగస్టు 3కళ్యాణదుర్గం ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం ఐదు సెల్‌ఫోన్లు చోరీ చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుత్తికి చెందిన ఉమేష్ అనే వ్యక్తి ప్రయాణికుల సెల్‌ఫోన్లను దొంగిలించినట్లు గుర్తించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే చర్యలు చేపట్టి నిందితుడిని పట్టుకుని, అతని వద్ద నుంచి ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కళ్యాణదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, నిందితుడిని కస్టడీలోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.

## న్యూ ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ కాసిం గారి 12 జిమ్ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు జిల్లా కృష్ణాజిల్లా మూడు జిల్లాలు. బాడీ బిల్డింగ్ పోటీలు..

భీమవరం ఆగస్టు 3 భీమవరం లో బివి రాజు వీరమ్మ పార్క్ లో కాసిం వారి టీం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు విచ్చేసిన భీమవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నందమూరి యువసేన జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామకృష్ణ చౌదరి మరియు చౌదరి ఫ్రెండ్ యూత్ సర్కిల్ సభ్యులు.

## ఎమ్మెల్యే అంజిబాబు ను కలిసిన అడిషనల్ ఎస్పీ విశ్వనాధం.

భీమవరం ఆగస్టు 3 పతినిధి.భీమవరం ; శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు ఎనలేనివని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. నూతన అడిషనల్ ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన డి విశ్వనాధం సోమవారం ఎమ్మెల్యే అంజిబాబు ను మర్యాద పూర్వకంగా కలిశారు. వీరితోపాటు ఏఅర్ డీఎస్పీ ఎం సత్యనారాయణ రావు, ఎఆర్ ఆర్ఐ వరప్రసాద్ లు ఉన్నారు.

## కూటమిపాలనతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు ఇంటింటికి కార్యక్రమంలో తెదేపా నాయకులు

తుగ్గలి ఆగస్టు 03.తుగ్గలి మండలం మామిళ్ళ కుంట గ్రామంలో "ఇంటింటికి కూటమి సంక్షేమ పథకాలు" కార్యక్రమం సోమవారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,ట్రైబల్ అడ్వైజర్ వెంకటపతి, తెదేపా మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట రామ చౌదరి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. స్థానిక నాయకులు డీలర్ తిమ్మప్ప, ఎడవలి తిమ్మప్ప, బూత్ కన్వీనర్ ఎల్లప్ప నాయకులు తో కలిసి ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి వస్తుందో, దరఖాస్తు ప్రక్రియ ఏమిటో క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలియజేశారు. అదే సమయంలో లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా, అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తామని నాయకులు స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజలకు మరింత చేరువగా ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాయకులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సంఘాల కృష్ణ, కొమ్మ వెంకటేష్, జానకిరామ్ రెడ్డి, వల్లే వెంకటేష్, బెస్తకృష్ణయ్య, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం నూతన పట్టాదార్ పాస్ బుక్ పంపిణీ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## తుగ్గలిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు - అవగాహన కార్యక్రమం

తుగ్గలి ఆగస్టు 03. ఎగ్గలి గ్రామంలోని 2వ అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్లు అంబిక, శకుంతల హాజరై తల్లులకు పలు సూచనలు చేశారు.శిశువు పుట్టిన వెంటనే నుంచి 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలు అమృతంతో సమానమని వారు తెలిపారు. తల్లిపాల వల్ల శిశువుకు సంపూర్ణ పోషణ అందడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. 6 నెలలు పూర్తయిన తర్వాత తప్పనిసరిగా అనుబంధ ఆహారాన్ని ప్రారంభించాలని సూచించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు తల్లిపాల ప్రాముఖ్యత, సరైన పద్ధతుల గురించి పోస్టర్ల ద్వారా వివరించారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## జొన్నగిరి గోల్డ్ మైన్స్‌కు విద్యాశాఖ వినతి: పాఠశాలలకు మౌలిక వసతులు, వాలంటీర్ల నియామకం కోరిక

తుగ్గలి, ఆగస్టు0 3( జొన్నగిరి--పగిడిరాయి మధ్య ఉన్న జొన్నగిరి గోల్డ్ మైన్స్ తమ సామాజిక బాధ్యతలో భాగంగా చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావాలని మండల విద్యాశాఖ అధికారులు కోరారు.మండల విద్యాశాఖ అధికారి రామ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తుగ్గలి, పగిడిరాయి గ్రామాల్లోని పాఠశాలల సమస్యలను గోల్డ్ మైన్స్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నిచర్ వంటి ప్రాథమిక వసతులు లేమి ఉందని, అదే సమయంలో విద్యా వాలంటీర్లను నియమిస్తే విద్యార్థులకు అదనపు బోధన సహాయం అందుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఇదే తరహాలో పగిడిరాయిలోని జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలకు కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని, గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తు కోసం వాలంటీర్లను నియమించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పగిడిరాయి టీడీపీ నాయకుడు ఈశ్వర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. బృందం గోల్డ్ మైన్స్ జనరల్ మేనేజర్ బాలాజీ, పీఆర్వో రాజేష్‌లను కలిసి వినతిపత్రం అందజేసింది.వినతిపై స్పందించిన జీఎం బాలాజీ మాట్లాడుతూ, "విద్యాభివృద్ధి మా ప్రాధాన్యత. ప్రతిపాదనను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. సామాజిక బాధ్యతలో భాగంగా పాఠశాలలకు మా వంతు సహాయం అందిస్తాం" అని హామీ ఇచ్చారు.మైన్స్ చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు అందితే డ్రాపౌట్లు తగ్గి, ఫలితాలు మెరుగుపడతాయని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆగస్టు 4న యర్రగుడిలో ఈశ్వరరెడ్డి 47వ వర్ధంతి

ఘనంగా సభ, ప్రదర్శనకు పిలుపు.

తుగ్గలి, ఆగస్టు03)నిస్వార్థ ప్రజాసేవకుడు, మాజీ ఎమ్మెల్యే, కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు యర్రగుడి ఈశ్వరరెడ్డి 47వ వర్ధంతిని ఆగస్టు 4న యర్రగుడి గ్రామంలో ఘనంగా నిర్వహించనున్నట్లు సీపీఎం సీనియర్ నాయకులు తెలిపారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఆయన స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు.పేదలు, భూమిలేని నిరుపేదలు, సుగాలి కుటుంబాల హక్కుల కోసం ఈశ్వరరెడ్డి జీవితమంతా పోరాడారని గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధి, సాగునీరు, విద్య, మౌలిక వసతుల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.ముఖ్యంగా యర్రగుడి చుట్టుపక్కల అటవీ భూములను డి-ఫారెస్టు చేయించి దాదాపు 1200 ఎకరాలను నిరుపేదలకు పంచిపెట్టడంలో ఆయన కీలకంగా వ్యవహరించారని అన్నారు.1967 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కె.బి. నరసప్పపై సుమారు 5 వేల ఓట్ల తేడాతో గెలిచి 1972 వరకు ఎమ్మెల్యేగా పనిచేశారని తెలిపారు.వర్ధంతి సభకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి. రాంభూపాల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆనంద్ బాబు, ఈశ్వరరెడ్డి మనవడు కె. జగదీశ్వరెడ్డి, పత్తికొండ ప్రాంత సీపీఎం, సీపీఐ నాయకులు హాజరుకానున్నారు.ఈశ్వరరెడ్డి అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తనయుడు యర్రగుడి భాస్కరెడ్డి, సీపీఎం నాయకులు కోరారు.

## గోపాలపురం నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం మరియు భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు


గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 3అభివృద్ధి మరియు రోడ్ల నిర్మాణం?గతంలో అధ్వానంగా ఉన్న రోడ్లను మెరుగుపరుస్తూ, కేవలం రెండు సంవత్సరాలలో 255 కిలోమీటర్ల రోడ్లు వేయడం జరిగింది.స్వతంత్రం వచ్చినప్పటికీ సరైన రోడ్లు లేని గ్రామాలకు సైతం ఇంటర్ కనెక్టివిటీతో కొత్త రోడ్లు వేయించాం.నియోజకవర్గంలో 28 కిలోమీటర్ల డ్రైనే నిర్మాణాలు చేపట్టడం జరిగింది. సంక్షేమం - నైతిక పాలనమన నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం మరియు పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలను దాదాపు 1,20,000 మంది అందుకుంటున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సంక్షేమం మరియు అభివృద్ధి సాధిస్తున్న నియోజకవర్గాల్లో గోపాలపురం ముందుంది.వైద్యం కోసం ఆరోగ్య శ్రీ సరిపోని సందర్భాల్లో, నియోజకవర్గ ప్రత్యేక నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా అదనంగా రూ. 13 కోట్లకు పైగా సహాయం అందించడం జరిగింది. ఇందులో ఎమర్జెన్సీ ఆపరేషన్ల కోసం రూ. 4 కోట్లు తక్షణమే మంజూరు

# చలికాలం మూడ్ భద్రం

## వింటర్ బ్లూస్

చలికాలం పని చేయబుద్ధి కాదు. హుషారుగా అనిపించదు. అదో వెలితిగా అనిపించే భావన. నిరాశ. ఆకలి లేకపోవడం. ఎండ, వెలుతురు లేక చిరాకు. ఇదంతా ఏదో మామూలు విషయం కాదని 'సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్' (శాడ్) అనే ఒక విధమైన డిప్రెషన్ అని మనస్తత్వ నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలం వస్తే మూడ్‌ను చెక్ చేసుకుంటూ జాగ్రత్తలు తీసుకోడవం చాలా అవసరం అంటున్నారు. అసలు ఈ 'శాడ్' ఏమిటి? ఉదయాన్నే సూర్యుడి ముఖం చూసి పనిలో పడితే అదోతృప్తి. సూర్యకిరణాలు ఒంటిని తాకితే లోలోపల ఉత్తేజం. కాసింత ఎండ పొడ తగిలితే మనసంతా ఉత్సాహం. కాని చలికాలంలో వణికించే చలి ఆ అవకాశాన్ని అరుదుగా ఇస్తుంది. పొద్దున లేవగానే మంచు స్వాగతం పలుకుతుంది. రోజంతా పలుచటి వెలుతురు తప్ప సూర్యుడు అందించే ఉత్తేజం మనకు చేరదు. దాంతో ఒళ్లంతా బద్ధకంగా, మనసంతా గజిబిజిగా అనిపిస్తుంది. ఇలాంటి స్థితిని 'వింటర్ బ్లూస్' అంటుంటారు. ఇంత వరకూ మామూలే. కాని కొందరికి ఈ సమయం చాలా నిరాశ, నిర్లిప్తతలు ఆవరిస్తాయి. ఏదో కోల్పోయినట్టు, అంతా ముగిసిపోయినట్టు అనిపిస్తుంది. కొందరికి ఆకలి మందగిస్తుంది. తెలియని డిప్రెషన్ కి కొందరు లోనవుతారు. దీన్నే 'సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్' (శాడ్) అంటున్నారు వైద్యులు. ఇలాంటి పరిస్థితిని గమనించుకుంటూ ఉండాలని హెచ్చరిస్తున్నారు.

### ఎండకు- మెదడుకు...



చలికాలం తొందరగా నిద్ర లేవాలనిపించదు. చలిలో లేచి ఏదైనా చేయాలనిపించదు. ఎనిమిది గంటలు దాటితే తప్ప సూర్యుడు తేటగా కనిపించదు. కాసింత వేడి ఒంటికి తగిలాక కొంచెం ఉత్సాహం వచ్చి పనులు మొదలుపెడతారు చాలామంది. ఇదంతా ఎందుకు? వాతావరణానికీ, మన మనసుకు మధ్య ఉండే సంబంధమే ఇందుకు కారణం అంటున్నారు మానసిక శాస్త్ర నిపుణులు. 'సూర్యుడి వెలుగు కారణంగా మెదడులో కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. అవి మనలో ఉత్సాహాన్ని నింపుతాయి. చలికాలంలో ఆ చర్యలు జరగకపోవడం వల్ల నిస్సారంగా, బద్ధకంగా అనిపిస్తుంది' అని వివరిస్తున్నారు.

### చలికాలమే మేలు అనుకుంటారా?

ఎండాకాలం తట్టుకోలేనంత వేడి ఉంటుంది. చలికాలం వస్తే బాగుండని ఆ వేడి తట్టుకోలేక కొందరు అనుకుంటారు. కానీ కొందరికి మాత్రం చలికాలం నచ్చదు. రోజంతా ఉత్సాహం లేని పనులు చేస్తూ, గంటల కొద్దీ ఒకేచోట గడుపుతూ ఉంటారు. ఈ సమయంలో ఒంట్లో సెరటోనిన్, మెలటోనిన్ రసాయనాలు విడుదల కాకపోవడమే ఇందుకు కారణమంటున్నారు వైద్యులు. సూర్యరశ్మి తక్కువగా ఉండటం కూడా దీనికి తోడై డిప్రెషన్ లోకి నెట్టేస్తుందని అంటున్నారు. అందుకే చలికాలం అనగానే కొందరిలో ఆనందం మాయమైపోతుంది. సంతోషం దూరమవుతుంది. ఏ పనీ చేసేందుకుఆసక్తిరాక మిన్నకుండి పోతుంటారు.

### దీన్ని గుర్తించేదెలా?

'సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్' అందరిలో ఉంటుందని చెప్పలేం. ఒకవేళ ఉన్నా, దాన్ని గుర్తించడం కష్టం. అత్యల్ప ఉష్ణోగ్రతలు కలిగిన దేశాల్లో చాలామంది దీని బారిన పడుతున్నారు. ఇటువంటి వారు తొందరగా డిప్రెషన్ లోకి వెళ్లిపోతున్నారు. తమకున్నది 'సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్' అన్న విషయం కూడా వారికి తెలియడం లేదు. కొందరు ఈ డిప్రెషన్ నుంచి బయట పడేందుకు అధికంగా తినడం, దురలవాట్లకు లోనవడం వంటివి చేస్తున్నారు. దీంతో ఆ ప్రభావం అంతా వారి ఆరోగ్యం మీద పడి తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.

### శాడ్ లక్షణాలు...

**రోజువారి పనుల్లో ఆసక్తి కోల్పోవడం**

**నిరాశ ఏకాగ్రత కోల్పోవడం**

**ఒంటరితనం, ఏకాంతం ఇష్టపడటం**

**నిద్రలేమి, అలసట (లేదా) అధిక నిద్ర, అధిక తిండి**

**నలుగురిలో కలవకపోవడం**

### ఏమిటి పరిష్కారం?

చలికాలంలో రోజూ పొద్దున్నే లేచి వ్యాయామం, యోగా చేయడం ఉత్తమమైన మార్గం. దీని వల్ల శరీరానికి ఉల్లాసంగా అనిపించడంతోపాటు మానసికంగా ఏదో ఒక పని చేయాలన్న సంసిద్ధత ఏర్పడుతుంది. ఎక్కువసేపు ఒకే చోట కూర్చుని పనిచేయకుండా రకరకాల పనులపై దృష్టి నిలపడం మరో పరిష్కారం. డిప్రెషన్ భావన వచ్చినప్పుడు ఆత్మీయులతో మాట్లాడటం, సంగీతం వినడం, డ్యాన్స్ చేయడం వంటివి మనసును తేలికపరుస్తాయని అంటున్నారు. చలికాలాన్ని ప్రకృతి సహజమైన విషయంగా భావించి, మనసు దృఢ పరుచుకుంటే మానసికంగా బలవంతులు అవుతారని వైద్యులు సూచిస్తున్నారు.

# గూగుల్ ప్లేలో బెస్ట్ యాప్‌లు ఇవే..




టెక్నాలజీ పెరిగి స్మార్ట్ ఫోన్ అందుబాటులోకి వచ్చాక అన్నీ సులభమైపోయాయి. ప్రతి అంశానికీ, పనికీ పదుల సంఖ్యలో మొబైల్ యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి.. వస్తున్నాయి. ఇలా వేలకొద్దీ యాప్‌లు ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు సేవలు అందిస్తున్నాయి. ఈ క్రమంలో ఆండ్రాయిడ్ యాప్ స్టోర్ అయిన గూగుల్ ప్లే 2025 ఏడాదికిగానూ ఉత్తమ యాప్‌లను ప్రకటించింది. గూగుల్ ప్లే యాప్ స్టోర్‌లో 2025లో అందుబాటులో ఉన్న యాప్‌లలో గేమ్స్, పర్సనల్ గ్రోత్, ఎవ్రీడే ఎషన్షియల్.. ఇలా ఒక్కో అంశానికీ కొన్ని ఉత్తమ యాప్‌లను పేర్కొంటూ జాబితాను విడుదల చేసింది. వీటిలో ఏఐ అనుసంధానిత యాప్‌లదే పైచేయి. ఉదాహరణకు ఓవరాల్ బెస్ట్ యాప్‌గా జొమాటోకు చెందిన సోషల్ యుటిలిటీ యాప్ 'డిస్ట్రిక్ట్' నిలిచింది. ఇది ఏఐని వినియోగించి వినియోగదారుల అభిరుచులను విశ్లేషించి డైనింగ్‌తో పాటు ఈవెంట్లు, సినిమా టికెట్ల బుకింగ్ వంటి సోషల్ యుటిలిటీ సేవలు రియల్ టైమ్ సమాచారంతో అందిస్తోంది. ఇక పర్సనల్ గ్రోత్ విభాగంలో 'ఇన్‌వీడియో ఏఐ' అత్యుత్తమ యాప్‌గా నిలిచింది. దీంతో టెక్ట్స్ రూపంలో ప్రాంప్ట్ ఇచ్చి నేరుగా మంచి మంచి వీడియోలు రూపొందించవచ్చు. బెస్ట్ హిడెన్ జెమ్‌గా టూన్‌సూత్ర అనే యాప్‌ను గూగుల్ ప్లే పేర్కొంది. ఇది ఏఐ-ఆధారిత సినిమాటిక్ మోడ్ ను ఉపయోగించి భారతీయ ప్రసిద్ధ కథలను డిజిటల్ ఎక్స్‌పీరియన్స్‌తో ఆసక్తికరంగా మారుస్తుంది. ఫోటో ఎడిటింగ్, నోట్స్ రూపొందించడం వంటి వాటిలో సాయమందించే గుడ్ నోట్స్, లుమినార్ యాప్‌లు ఉత్పాదకత విభాగంలో ఉత్తమంగా నిలిచాయి. ఇవి ఏఐ ఫీచర్లతో ఫొటో ఎడిటింగ్, నోట్స్ టేకింగ్?ను సులభతరం చేస్తున్నాయి. వ్యక్తగత ఆరోగ్య సంరక్షణ, జీవనశైలికి సంబంధించిన అంశాల్లోనూ కొన్ని యాప్‌లు ఏఐ వినియోగాన్ని విస్తరిస్తున్నాయి. అలాంటివాటిలో ఉత్తమమైనవే డైలీప్లానర్, స్లీపిసోల్‌బయో యాప్‌లు. ఇక గేమింగ్ విషయానికి వస్తే లెక్కలేనన్నీ ఆండ్రాయిడ్ యాప్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే వాటిలో ఏఐ ఫీచర్లతో లోకల్ ఫ్లేవర్ జోడించిన యాప్‌లకు మంచి ఆదరణ ఉంటోంది. అలాంటి యాప్‌లే కుకీరన్ ఇండియా, కమలా, రియల్ క్రికెట్ స్వప్ వంటివి. గూగుల్ కొత్తగా టాప్ ట్రెండింగ్ కేటగిరీని కూడా ప్రవేశపెట్టింది. ఇందులో ఇన్‌స్టామార్ట్, సీఖో, అడోబ్ ఫైర్ ఫ్లై వంటి యాప్‌లు బెస్ట్‌గా నిలిచాయి. ఆవిష్కరణ, నాణ్యత, యూజర్ ఇంపాక్ట్, సాంస్కృతిక ఔచిత్యం, ఏఐ-ఆధారిత ఎక్స్‌పీరియన్స్ ఆధారంగా ఈ బెస్ట్ యాప్‌లను గూగుల్ ప్లే ఎంపిక చేసింది. రోజువారీ ఉపయోగం, స్థానికతను జోడించడం, వివిధ రకాల ఫోన్లు, డివైజ్‌లలో వినియోగించగల వెసులుబాటు ఉన్న యాప్‌లను హైలైట్ చేసింది. వాస్తవానికి, 69 శాతం మంది భారతీయ యూజర్లు ఏఐతో తమ మొదటి ఎక్స్‌పీరియన్స్ ఆండ్రాయిడ్ యాప్‌ల ద్వారానే పొందుతున్నారని గూగుల్ తన బ్లాగ్‌లో పేర్కొంది.

# డేటా సెంటర్ల ఏర్పాటులో సవాళ్లు.. భారత్ ఏం చేయాలంటే..

సముద్ర గర్భంలో కేబుళ్ల ద్వారా నిమిషాల వ్యవధిలో పెద్దమొత్తంలో సమాచారాన్ని ప్రపంచం నలుమూలలా చేరవేసే శక్తిమంతమైన కేంద్రాల గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? అవును.. అవే డేటా సెంటర్లు. డేటా సెంటర్లు డిజిటల్ స్టోరేజ్ కోసం ప్రాసెసింగ్ హౌస్‌లుగా పని చేస్తాయి. మనం ఆన్‌లైన్‌లో చేసే ప్రతి పనికి (ఉదాహరణకు, గూగుల్‌లో శోధించడం, యూట్యూబ్ వీడియో చూడటం, జీమెయిల్ పంపడం, ఫొటోను క్లౌడ్‌లో సేవ్ చేయడం లేదా ఆన్‌లైన్ గేమ్ ఆడటం) మూల కారణం డేటా సెంటర్లే. ఈ విభాగంలో టెక్నాలజీ దిగ్గజాలైన గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్.. వంటి అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడు తమ దృష్టిని భారత్‌పై కేంద్రీకరించాయి. భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి దేశంలో డేటా సెంటర్ల నిర్మాణానికి సిద్ధమవుతున్నాయి. ఇదొకవైపు డిజిటల్ ఇండియాకు శుభపరిణామం అయినప్పటికీ, మరోవైపు దేశ ఇంధన భవిష్యత్తుకు పెద్ద సవాలుగా పరిణమిస్తుందనే వాదనలున్నాయి.

### భారత్ ఎందుకు?

భారత్‌లో డేటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ఇండియా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ మార్కెట్‌గా ఉంది. కోట్లాది మంది ఇంటర్నెట్ యూజర్లు, పెరుగుతున్న 5జీ విస్తరణ, యూపీఐ లావాదేవీలు, ఓటీటీ వినియోగం విపరీతంగా పెరిగింది. ఈ భారీ డేటా డిమాండ్‌ను తీర్చాలంటే వినియోగదారులకు తక్కువ లేటెన్సీ అంటే వేగవంతమైన సేవలు కల్పించాలంటే డేటా సర్వర్లు భౌగోళికంగా వారికి చేరువలో ఉండాలి. భారత ప్రభుత్వ చట్టాల ప్రకారం దేశానికి సంబంధించిన సున్నిత డేటాను దేశ సరిహద్దుల్లోనే నిల్వ చేయాలని అంతర్జాతీయ కంపెనీలకు నిర్దేశిస్తున్నాయి. ఇది ఆయా కంపెనీలకు దేశంలోనే డేటా సెంటర్లను స్థాపించేందుకు సిద్ధపడేలా చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు, సులభతరమైన అనుమతులు కల్పిస్తున్నాయి. భారత్‌లో నైపుణ్యం కలిగిన ఇంజినీర్లు, సాంకేతిక నిపుణుల లభ్యత ఇందుకు సానుకూల అంశంగా ఉంది.

### డేటా సెంటర్లకు ఎంత విద్యుత్ కావాలంటే..

డేటా సెంటర్లకు తరచుగా భారీగా విద్యుత్ అవసరం అవుతుంది. దీనికి కారణం వాటిలో నిరంతరం 24/7 పనిచేసే వేలాది సర్వర్లు (కంప్యూటర్లు) ఉంటాయి. డేటాను ప్రాసెస్ చేయడం, నిల్వ చేయడం, బదిలీ చేయడం వంటి నిరంతర కార్యకలాపాల కోసం ప్రతి సర్వర్‌కు గణనీయమైన విద్యుత్ అవసరం అవుతుంది. ఈ ప్రక్రియలో సర్వర్లన్నీ అధిక మొత్తంలో ఉష్ణాన్ని ఉత్పత్తి చేస్తాయి. వేడి పెరిగితే సర్వర్లు దెబ్బతినే ప్రమాదం ఉంది. కాబట్టి, సర్వర్లను సరైన ఉష్ణోగ్రత వద్ద ఉంచడానికి భారీ స్థాయిలో కూలింగ్ వ్యవస్థలు పనిచేయాలి. నివేదికల ప్రకారం, ఒక డేటా సెంటర్‌లోని మొత్తం విద్యుత్ వినియోగంలో సుమారు 40% వరకు కేవలం కూలింగ్ కోసమే ఖర్చు అవుతుంది.

### ఉష్ణోగ్రత నియంత్రణ ఎలా?

సర్వర్లలో ఉత్పత్తి అయ్యే అధిక వేడిని తగ్గించడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ సాంకేతికతలను ఉపయోగిస్తున్నారు. కంప్యూటర్ రూమ్ ఎయిర్ కండిషనింగ్/హ్యాండ్లర్ యూనిట్లను ఉపయోగించి సర్వర్ల చుట్టూ ఉన్న గాలిని చల్లబరుస్తారు. ఇది అత్యంత సాధారణ పద్ధతి. నీటిని ఆవిరి చేసి దాని ద్వారా ఉత్పత్తయ్యే చల్లదనాన్ని ఉపయోగించి వేడి గాలిని చల్లబరచడం ఇంకోపద్ధతి. వేడి వాతావరణం ఉన్న భారత్ వంటి దేశాలకు ఇది మెరుగైన మార్గం అవుతుంది. లిక్విడ్ కూలింగ్ అనేది ఆధునిక పద్ధతి. సర్వర్ చిప్‌లకు నేరుగా ప్రత్యేకమైన ద్రవాలను పంపడం ద్వారా వేడిని తొలగిస్తారు. దీనివల్ల విద్యుత్ వినియోగం తగ్గుతుంది. చాలా కంపెనీలు డేటా సెంటర్ల నుంచి వచ్చే వేడి నీటిని సమీపంలోని పారిశ్రామిక అవసరాలకు మళ్లిస్తున్నారు.

### ఇంధన సవాళ్లు..

భారతదేశం 2070 నాటికి 'నికర-శూన్య కర్బన ఉద్గారాల' లక్ష్యాన్ని సాధించాలని, 2030 నాటికి స్థాపిత విద్యుత్ సామర్థ్యంలో 50% పునరుత్పాదక వనరుల నుంచి దీన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌లో ప్రస్తుతం అధిక విద్యుత్ ఉత్పత్తికి ప్రధాన ఆధారం థర్మల్ విద్యుత్ (బొగ్గు). డేటా సెంటర్ల కోసం విపరీతంగా పెరిగే విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి ప్రభుత్వం మళ్లీ థర్మల్ విద్యుత్‌పై ఆధారపడాల్సి వస్తే అది మన పునరుత్పాదక లక్ష్యాలను దెబ్బతీస్తుంది. కార్బన్ ఉద్గారాలు పెరిగి పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుంది.

### భారత్ ఎంచుకోవాల్సిన పంథా..

ఈ సంక్లిష్ట సమస్యను పరిష్కరించడానికి భారతదేశం ఒక సమగ్రమైన, పర్యావరణ అనుకూల విధానాన్ని అనుసరించాలి. భారత ప్రభుత్వం 'గ్రీన్ డేటా సెంటర్' విధానాన్ని ప్రవేశపెట్టాలి. డేటా సెంటర్ ఆపరేటర్లు తమకు అవసరమైన విద్యుత్‌లో కనీసం 60% పునరుత్పాదక ఇంధన వనరుల నుంచి పొందాలని (ఉదాహరణకు, సోలార్ లేదా విండ్ పవర్ ప్లాంట్‌లతో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్) తప్పనిసరి చేయాలి. విద్యుత్ వినియోగ సమర్థత వంటి పారామితుల ఆధారంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. లిక్విడ్ కూలింగ్, నేచురల్ ఎయిర్ కూలింగ్ (చల్లని ప్రాంతాల్లో) వంటి అత్యంత సమర్థవంతమైన కూలింగ్ సాంకేతికతలను ఉపయోగించే డేటా సెంటర్లకు అధిక రాయితీలు ఇవ్వాలి. విద్యుత్‌ను వృథా చేసే వ్యవస్థలకు బదులుగా ఆధునిక, పర్యావరణ అనుకూల యంత్రాలను ఉపయోగిస్తే కొన్ని రాయితీలు పరిశీలించవచ్చు. సౌర, పవన విద్యుత్ నిరంతరంగా లభించదు. కాబట్టి, ఈ విద్యుత్‌ను నిల్వ చేయడానికి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి సాంకేతికతలపై పెట్టుబడులు పెంచాలి. ఇది డేటా సెంటర్లకు నిరంతరాయంగా పునరుత్పాదక విద్యుత్తును సరఫరా చేయడానికి దోహదపడుతుంది.



# 'స్పాట్' పెట్టిందో సఫా..!




దాని పేరు స్పాట్.. బరువు దాదాపు ఒక జర్మన్ షెపర్డ్ కుక్కతో సమానం. అయితే ఇది కేవలం డాన్స్ వీడియోలతో వైరలైన రోబో శునకం కాదుసుమా.. ప్రస్తుతం ఇది అమెరికా, కెనడాలోని 60కి పైగా పోలీసు విభాగాలలో, అత్యంత ప్రమాదకరమైన మిషన్లలోకి దూసుకుపోతోంది. దీనిధర వింటే కళ్లు బైర్లు కమ్ముతాయి: ప్రాథమిక యూనిట్ ధర దాదాపు రూ.90 లక్షలు (100,000 డాలర్లు). అధునాతన అదనపు పరికరాలతో కలిపి ఇది రూ.2.2 కోట్లు (250,000 డాలర్లు) దాటిపోతుంది.

### ప్రాణాపాయ మిషన్లలోకి ప్రవేశం

అయిదేళ్ల క్రితం ఆవిష్కరించిన ఈ నాలుగు కాళ్ల రోబో, ఇప్పుడు పోలీసుల అత్యవసర ఆపరేషన్లలో కీలకంగా మారింది. మానవ ప్రాణాలను పణంగా పెట్టాల్సిన చోట, స్పాట్ ముందుంటుంది. ప్రమాదకరమైన వస్తువులను తనిఖీ చేయడానికి, సాయుధ గ్యాంగ్‌స్టర్‌ల మధ్య చిక్కుకున్న బందీల రక్షణలో, రసాయనాలు చిందటం లేదా ప్రమాదకరమైన ప్రదేశాల సర్వేల్లో దీని సేవలు అపారం. ఒక హెూస్టేజ్ రెస్క్యూ మిషన్ గురించి మసాచుసెట్స్ స్టేట్ పోలీస్‌కు చెందిన ట్రూపర్ జాన్ రగోసా చెబుతూ, 'స్పాట్ ఒక ఆ దుండగుడిని ఎదుర్కొన్నప్పుడు, 'ఏంటీ కుక్క?' అంటూ అవాక్కయ్యాడు'.. అని తెలిపారు.

### 'స్పాట్' ఏం చేయగలదంటే..



'స్పాట్'ను ఒక టాబ్లెట్ కన్సోల్ ద్వారా నియంత్రించవచ్చు. ఈ రోబో సామర్థ్యాలు సంప్రదాయ చక్రాల రోబోల కంటే ఎంతో మెరుగ్గా ఉన్నాయి. ఎగిరి దూకడం, మెట్లు ఎక్కడం, జారే ఉపరితలాలపై నడవడం. మల్టిపుల్ కెమెరాల నుండి లైవ్ వీడియో స్ట్రీమ్ పంపడం, ఆటోమేటిక్‌గా అడ్డంకులను గుర్తించి, దారి మళ్లడం లాంటి సవాళ్లను అవలీలగా ఎదుర్కొంటుంది. తాళం వేసిన తలుపులను కూడా తెరవగలుగుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2,000 స్పాట్ రోబోలు పనిచేస్తుండగా, భద్రతా ఏజెన్సీల నుండి డిమాండ్ అనూహ్యంగా పెరిగిందని బోస్టన్ డైనమిక్స్ వైస్ ప్రెసిడెంట్ బ్రెండన్ షుల్మాన్ తెలిపారు.

### పోలీసు ప్రపంచానికి పెద్ద అండ

చివరికి, డ్యాన్స్ వీడియోలతో ప్రపంచాన్ని నవ్వించిన ఈ రోబో, ఇప్పుడు ఆధునిక పోలీసు వ్యవస్థ సంక్లిష్ట ప్రపంచంలోకి దూసుకుపోతూ, ఆవి ష్కరణకు, వివాదా నికి మధ్య నిలుస్తోంది. రూ.90 లక్షల ఈ 'రోబో డాగ్' భవి ష్యత్తు పోలీసు ప్రపంచాన్ని పూర్తిగా మార్చబోతోందనేది మాత్రం నిస్సందేహం.

### అంతులేని ప్రశ్నలు.. ఆందోళనలు

స్పాట్ ప్రవేశంతో సాంకేతికత ఎంత ఆశ కలిగిస్తోందో, అంతకు మించిన ప్రశ్నలు, భయాలు రేకెత్తుతున్నాయి. ఇది కేవలం సాంకేతిక ఆవిష్కరణ మాత్రమే కాదు, పోలీసు వ్యవస్థలో ఒక కొత్త శకానికి సంకేతం. న్యూయార్క్ పోలీసులు 2021లో స్పాట్‌ను ఉపయోగించడంపై నిరసనలు వెల్లువెత్తాయి. దాని అధిక ధర, నిఘా పాత్రపై ప్రజలు ఆందోళన చెందారు. నిరసనల కారణంగా తాత్కాలికంగా ఆపినా, తర్వాత కొత్తగా రెండు యూనిట్లు కొనుగోలు చేశారు. టెక్సాస్ ఏ అండ్ ఎం ప్రొఫెసర్ రాబిన్ మర్ఫీ మాట్లాడుతూ.. స్పాట్ చురుకుదనం గొప్పదే అయినా, రోబోటిక్ సాధనాల వాడకం పెరిగితే పోలీసులు ప్రజల నుండి మరింత దూరం అవుతారన్నారు. యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ ప్రొఫెసర్ ర్యాన్ కాలో మాట్లాడుతూ.. 'అధికారులు ప్రాణాలను పణంగా పెట్టకూడదు, కానీ మనం రోబోటిక్ పోలీసు రాజ్యంగా మారకూడదు'.. అని హెచ్చరించారు.

# రైల్వే, ఎన్‌హెచ్ఏఐ ప్రణాళిక




## ప్రమాదాల నివారణకు కృత్రిమ మేధ

## ట్రాక్‌లపై లోపాలు గుర్తింపు

## బోగీలు పట్టాలు తప్పకముందే అప్రమత్తత

## జాతీయ రహదారులపై గుంతలు, పగుళ్ల ట్రేస్

అమరావతి: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రమాదాల నివారణకు కేంద్ర రైల్వేశాఖ, జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) శాఖులు ప్రత్యేక కార్యాచరణకు సన్నద్ధ మవుతున్నాయి. ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌(ఏఐ) పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ కార్యాచరణను రూపొందించాయి. రైల్వే ట్రాక్‌లపై లోపాలను ముందుగానే గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు రైల్వే శాఖ ప్రణాళిక రూపొందించగా... జాతీయ రహదారులపై 30 రకాల లోపాలను గుర్తించి సరిచేసేందుకు జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) సన్నద్ధమవుతోంది. ఆ మేరకు ఆ రెండు శాఖల కార్యాచరణ ఇలా ఉంది..

### పట్టాలు తప్పకముందే అప్రమత్తం చేసే సీబీఎం

రైలు బోగీలు పట్టాలు తప్పకుండా ముందుగానే గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు కేంద్ర రైల్వే శాఖ ఏఐ పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. 'కండీషన్ బేస్డ్ మానిటరింగ్(సీబీఎం) సిస్టం' పేరుతో ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది. దక్షిణ కొరియాకు చెందిన గ్లోబిజ్ ఈ ఏఐ పరిజ్ఞానాన్ని రూపొందించింది. ముందుగా హైస్పీడ్ రైళ్లలో ఈ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని నిర్ణయించింది. అనంతరం దశల వారీగా ఇతర రైళ్లలో కూడా ప్రవేశపెట్టనుంది. ఏఐ ఆధారిత సెన్సార్లను రైళ్లలో ఏర్పాటు చేస్తారు. రైలు చక్రాలు, బోగీలు, తలుపులు, ఎలెక్ట్రికల్ సిస్టంలలో ఏర్పాటు చేస్తారు. రైలు ప్రయాణిస్తున్నప్పుడు వచ్చే వైబ్రేషన్లు, రైలు మెకానికల్ బిహేవియర్‌ను ఈ సెన్సార్లు రికార్డు చేస్తాయి. రైలులోనే పొందుపరిచే ఎడ్జ్ సర్వర్లు వాటిని వెనువెంటనే విశ్లేషిస్తాయి. రైలు పట్టాలపై ఎక్కడైనా లోపాలు ఉంటే రైలు వైబ్రేషన్లు, మెకానికల్ బిహేవియర్‌లో వ్యత్యాసం తెలుస్తుంది. అంటే కొంత దూరంలో ఎక్కడో ట్రాక్‌పై లోపాలు ఉన్నాయని గుర్తించి అప్రమత్తం చేస్తుంది. దాంతో వెంటనే లోకో పైలట్ ట్రైన్ వేగాన్ని తగ్గించడంతోపాటు అవసరమైతే నిలిపివేస్తారు. అనంతరం రైల్వే సాంకేతిక బృందాలు ట్రాక్ వెంబడి పరిశీలించి లోపాలను సరిచేస్తాయి. తద్వారా ముందుగానే అప్రమత్తమై రైలు పట్టాలు తప్పడం వంటి ప్రమాదాలను నివారించవచ్చు. అందుకోసం రూపొందించిన సీబీఎం విధానాన్ని దేశంలో అన్ని రైళ్లలో దశల వారీగా ప్రవేశపెట్టాలన్నదే లక్ష్యమని రైల్వే శాఖ వర్గాలు చెబుతున్నాయి.

### జాతీయ రహదారులపై డాష్‌కామ్ చెక్

జాతీయ రహదారులపై గుంతలతోపాటు ఇతర లోపాలు గుర్తించేందుకు 'డాష్‌కామ్ అనలిటిక్స్ సర్వీసెస్' పేరిట ఎన్‌హెచ్ఏఐ సరికొత్త కార్యాచరణను చేపట్టింది. అందుకోసం అత్యధిక రిజల్యూషన్ ఉన్న స్మార్ట్ కెమెరా సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. జాతీయ రహదారులపై రూట్ పెట్రోలింగ్ వాహనాలు(ఆర్‌పీవీ)లకు ఈ స్మార్ట్ కెమెరాలను అమరుస్తారు. పెట్రోలింగ్ చేస్తుంటే ఆటోమేటిగ్గా రహదారులను స్కాన్ చేస్తూ ఫొటోలు తీస్తాయి. 30 రకాల అంశాలను ఈ ఫొటోల ద్వారా గుర్తించవచ్చు. రహదారులపై చిన్న పగుళ్లు, గుంతలు, బారియర్లు లేకపోవడం, రాంగ్‌రూట్లో వాహనదారులు రోడ్లపైకి వచ్చేందుకు రోడ్లను కట్ చేయడం వంటివాటి ఫొటోలు నేరుగా 'సెంట్రల్ డేటా లేక్'పేరుతో ఏర్పాటు చేసే కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరుతాయి. ఆ ఫొటోల ద్వారా గుర్తించిన లోపాలను ఎన్‌హెచ్ఏఐ అధికారులు సరిదిద్దుతారు. జీపీఎస్ విధానం ద్వారా లోపాలు ఉన్న ప్రదేశాన్ని కచ్చితంగా గుర్తించి మరమ్మతులు చేపడతారు. ఎన్‌హెచ్ఏఐ దేశంలో 40వేల కి.మీ. జాతీయ రహదారులను ఐదు జోన్లుగా విభజించి డ్యాష్‌కామ్ సిస్టం పరిధిలోకి తీసుకురానుంది. తద్వారా జాతీయ రహదారులపై ప్రమాదాలను తగ్గించాలన్నది ఎన్‌హెచ్ఏఐ లక్ష్యం.

# ప్రయోగాల నుంచి ప్రయోజనాల దిశగా..

## ఎంటర్‌ప్రైజ్ ఏఐ ముందున్న సవాళ్లు!




కృత్రిమ మేధ (ఏఐ) ఇప్పుడు కేవలం ప్రయోగశాలలకో, మొబైల్ యాప్‌లకో పరిమితమైన సాంకేతికత కాదు. ప్రపంచవ్యాప్తంగా వ్యాపార సంస్థలు తమ రోజువారీ కార్యకలాపాల్లో ఏఐని అంతర్భాగం చేసుకుంటున్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో 'మోడల్ సామర్థ్యం' కంటే ఇప్పుడు దాని 'నిర్వహణా సామర్థ్యం' పైనే చర్చ ఎక్కువగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎంటర్‌ప్రైజ్ ఏఐ మనుగడకు నియంత్రణ, సమన్వయం కీలకంగా మారుతున్నాయిని ప్రముఖ సంస్థ గార్ట్‌నర్ అంచనా వేసింది.

### 2027 నాటికి 40 శాతం ప్రాజెక్టులు రద్దు?

గార్ట్‌నర్ అంచనా ప్రకారం, 2027 చివరి నాటికి సుమారు 40 శాతం ఏజెంటిక్ ఏఐ ప్రాజెక్టులు మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉంది. ఇందుకు కారణం.. అంచనాలకు మించి నిర్వహణ ఖర్చులు పెరగడం, వ్యాపార పరంగా స్పష్టమైన విలువ జోడింపు కనిపించకపోవడం వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. ఇదిలాఉండగా, కేవలం ఏఐ మోడల్స్‌ను కొనుగోలు చేయడం వల్ల లాభం లేదని, పని విధానాన్ని పునర్నిర్మించడం, పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారానే ఫలితాలు వస్తాయని మెకిన్సే పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.




### అడ్డంకిగా అవాస్తవ సమాచారం

ఏఐ వ్యవస్థలు ఇచ్చే సమాచారం ఎంతవరకు నమ్మదగినది? అనే ప్రశ్న ఇప్పుడు పెద్ద కంపెనీలను వేధిస్తోంది. కేపీఎంజీ 2025 నివేదిక ప్రకారం.. 54 శాతం మంది ప్రతినిధులు డేటాలో ఉన్న అశాస్త్రీయతను ప్రధాన రిస్క్‌గా భావిస్తున్నారు. 45 శాతం మంది ఏఐ సృష్టించే తప్పుడు సమాచారం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యల వల్ల పైలట్ ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలోకి రావడానికి జాప్యం జరుగుతోంది. ఇక్కడే గవర్నెన్స్(నియంత్రణ) ప్రాముఖ్యత సంతరించుకుంటోంది. ఏఐ తీసుకునే నిర్ణయాలకు ఎవరు బాధ్యత వహించాలి? ఆ నిర్ణయం వెనుక ఉన్న లాజిక్ ఏమిటి? అనే అంశాలపై స్పష్టత లేకపోతే సంస్థలు భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుంది.

### సమీకృత పరిష్కారం

ప్రముఖ టెక్ నిపుణుడు, ఎవాల్యుయేట్‌ఐక్యూ సహ వ్యవస్థాపకుడు సంజయ్ కొప్పికర్ అభిప్రాయం ప్రకారం.. ఎంటర్‌ప్రైజ్ ఏఐలో గవర్నెన్స్, సమన్వయం అనేవి విడివిడి అంశాలు కావు. ఇవి ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలు. 'ఏఐని కేవలం అమలు చేయడం ముఖ్యం కాదు, దానిని నియంత్రించగలగడం, వివరించగలగడం, నమ్మదగినదిగా మార్చడం తక్షణ అవసరం' అని చెప్పారు.

### భారీ పెట్టుబడులు - రాబడిపై ఆందోళనలు

టెక్ దిగ్గజాలు జనరేటివ్ ఏఐ మౌలిక సదుపాయాల కోసం బిలియన్ల డాలర్లు కుమ్మరిస్తున్నాయి. నిత్యం కొత్త వెర్షన్లు, కొత్త మోడల్స్ మార్కెట్లోకి వస్తుండటంతో పాత టెక్నాలజీ త్వరగా కాలం చెల్లిపోతోంది. దీంతో పెట్టుబడిని ఎలా వెనక్కి తీసుకోవాలనే దానిపై కంపెనీలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. దాంతో కంపెనీలు క్లౌడ్ కంప్యూటింగ్ ఖర్చులను తగ్గించుకోవడానికి చిన్న, ప్రత్యేకమైన మోడల్స్ వైపు మొగ్గు చూపుతున్నాయి. ఏఐ ఇచ్చే అవుట్‌పుట్ నమ్మదగ్గదిగా ఉంటేనే క్లయింట్లు డబ్బు చెల్లించడానికి సిద్ధంగా ఉంటారు. అందుకే ట్రస్ట్‌ను ఒక ఫీచర్‌గా కంపెనీలు అమ్ముతున్నాయి. పూర్తిగా ఏఐపై ఆధారపడకుండా మానవ పర్యవేక్షణ ఉండేలా హైబ్రిడ్ వర్క్ ఫ్లోలను డిజైన్ చేస్తున్నాయి.

# వ్యూహాత్మక ఖనిజాల వేట

సాంకేతిక, రక్షణ రంగాల్లో స్వయంసమృద్ధి సాధించే దిశగా భారత్ కీలక అడుగు వేసింది. దేశీయంగా 'రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ల' (అరుదైన అయస్కాంత ఖనిజాలు) ఉత్పత్తిని భారీగా పెంచడమే కాకుండా లిథియం వంటి కీలక ఖనిజాల అన్వేషణను వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2030 నాటికి ఏడాదికి 5,000 టన్నుల అరుదైన అయస్కాంత ఖనిజాల ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకోవడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ లోక్‌సభలో వెల్లడించారు.

### విశాఖలో ప్లాంట్ ప్రారంభం

అణుశక్తి విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం, విశాఖపట్నంలో 'సమారియం-కోబాల్ట్' అయస్కాంతాల తయారీ ప్లాంట్ ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించింది. దీని ప్రస్తుత సామర్థ్యం ఏడాదికి 500 టన్నులు. తదుపరి దశలో దీన్ని 2,000 టన్నులకు, ఆపై 2030 నాటికి 5,000 టన్నులకు పెంచనున్నారు. నియోడైమియం-ఐరన్-బోరాన్ వంటి అధునాతన అయస్కాంతాల తయారీపై పైలట్ ప్రాజెక్టును కూడా ప్రభుత్వం చేపట్టింది.




### పెరుగుతున్న డిమాండ్.. ప్రైవేటు భాగస్వామ్యం

ప్రస్తుతం దేశంలో ఈ అయస్కాంతాల అవసరం ఏడాదికి 4,000 టన్నులుగా ఉండగా 2030 నాటికి అది 8,000 టన్నులకు చేరుతుందని అంచనా. ఈ అంతరాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వం అణుశక్తి చట్టంలో సవరణలు తీసుకువచ్చింది. తద్వారా కీలక ఖనిజాల అన్వేషణలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యానికి పచ్చజెండా ఊపింది. అయితే, యురేనియం వంటి వ్యూహాత్మక వనరులపై మాత్రం ప్రభుత్వ నియంత్రణ కొనసాగుతుంది.

### లిథియం అన్వేషణపై దృష్టి

ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), పునరుత్పాదక ఇంధన నిల్వలకు అత్యంత కీలకమైన లిథియం కోసం రాజస్థాన్‌లోని దేగానా, జమ్మూ కాశ్మీర్‌లోని రియాసి జిల్లాల్లో ముమ్మరంగా పరిశోధనలు సాగుతున్నాయి. దేగానాలో ప్రాథమిక సర్వేలు పూర్తయ్యాయని త్వరలోనే తవ్వకాలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. తమిళనాడు, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో 'రేర్ ఎర్త్ కారిడార్ల'ను ఏర్పాటు చేయడం ద్వారా ఖనిజ శుద్ధి ప్రక్రియను బలోపేతం చేయనున్నారు.

### వీటిని ఎందుకు ఉపయోగిస్తారు?

ఈ అరుదైన ఖనిజాలు కేవలం ఎలక్ట్రానిక్స్ కోసమే కాకుండా.. రక్షణ రంగంలో క్షిపణులు, రాడార్ల తయారీలో, అంతరిక్ష రంగంలో శాటిలైట్ కమ్యూనికేషన్ సిస్టమ్స్‌లో, గ్రీన్ ఎనర్జీ విభాగంలో విండ్ టర్బైన్లు, ఈవీ మోటార్లలో ఇవి అత్యంత కీలకం. రాజస్థాన్, గుజరాత్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో శిలల రూపంలో ఉన్న ఖనిజ నిక్షేపాలను వెలికితీయడం కొంత సంక్లిష్టమైనప్పటికీ అధునాతన సాంకేతికతతో ఈ సవాలును అధిగమిస్తామని కేంద్రం ధీమా వ్యక్తం చేసింది.

# నేడు ఆటిజం అవేర్‌నెస్ డే చాట్‌బాట్

సాంకేతికతకు, సామాజిక స్పృహ తోడైతే అది మానవత్వానికి మరో అడుగు అవుతుంది. ఆటిజం ఉన్న పిల్లల కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలు, సవాళ్ల గురించి తెలుసుకున్న ముగ్గురు ఇంజినీరింగ్ స్టూడెంట్స్ 'అయ్యో!' అనుకోవడానికి మాత్రమే పరిమితం కాలేదు. తమ ఆలోచనలు, సాంకేతిక జ్ఞానానికి పదును పెట్టి ఆటిజం ఉన్న పిల్లల పేరెంట్స్‌ను అన్ని రకాలుగా గైడ్ చేసే 24/7 థెరపిటిక్ ఏఐ--చాట్‌బాట్‌ను రూపొందించి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. సాంగ్లీ (మహారాష్ట్ర)లోని రాజారాంబాపు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్‌లో తెల్లవారుజామున అక్కడొకరు, ఇక్కడొకరు నిద్ర లేస్తున్నారు. అయితే ఒక కంప్యూటర్ ల్యాబ్ లోపల ముగ్గురు యువ ఇంజినీర్‌లు మాత్రం నిద్ర అనేదే లేకుండా దీక్షగా పనిలో నిమగ్నమయ్యారు. కోడ్‌ను మెరుగు పరుస్తూ, రెస్పాన్స్‌ను పరీక్షిస్తూ ఏఐ సిస్టమ్‌కు శిక్షణ ఇస్తున్నారు. 'న్యూరోస్టార్స్'గా పిలవబడే వైష్ణవి రాజ్‌కుమార్ పాటిల్, అభిషేక్ శివప్రసాద్, గణేష్ రామచంద్రలకు అదొక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా మారింది. ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులు రోజూ ఎదుర్కొనే సవాళ్లను పరిష్కరించడంలో సహాయపడడానికి రూపొందించిన వారి ఏఐ--ఆధారిత చాట్‌బాట్ నేషనల్ ఏఐ హ్యాక్‌థాన్‌లో గ్రాస్ప్ 2026 గెలుచుకుంది. అయిదువేల మంది విద్యార్థులతో పోటీపడి ఈ ముగ్గురు 'ఏఐ ఫర్ సోషల్ గుడ్' విభాగంలో మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. లక్ష రూపాయల నగదు, మెంటర్‌షిప్ అవకాశాలు, ఇంటర్న్‌షిప్స్, ఒక యూరోపియన్ యూనివర్శిటీతో కలిసి పనిచేసే అవకాశం వారికి లభించింది.

### ఆ రోజు నుంచే...

ఈ ముగ్గురు మిత్రుల క్లాస్‌మేట్ ఒకరు ఒకరోజు తన సోదరికి ఉన్న ఆటిజం సమస్య గురించి వివరిస్తూ, తమ కుటుంబం పడే బాధలను చెప్పుకుంటూ వచ్చాడు. 'అయ్యో!' అనుకోవడానికే పరిమితం కాలేదు వారు. ఎంతోమంది యువతీయువకులతో 'యునైటెడ్ ఫర్ ఆటిజమ్' పేరుతో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఊరూవాడ, పాఠశాలలు తిరుగుతూ ఆటిజం గురించి అవగాహన పరిచేవారు. కాలక్రమంలో ఇది 'డ్రీమ్ ఉడాన్ ఫౌండేషన్' అనే రిజిస్టర్డ్ ఎన్‌జీవోగా రూపాంతరం చెందింది. 'డ్రీమ్ ఉడాన్ ఫౌండేషన్'తో ప్రయాణం ప్రారంభించిన తరువాత లోపాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోగలిగారు. మన దేశంలో ఆటిజం అనేది నిర్మాణాత్మక సవాళ్లతో కూడుకొని ఉంది. ఆటిజం గురించి బొత్తిగా అవగాహన లేని తల్లిదండ్రులు, పరిమిత సంఖ్యలో థెరపిస్ట్‌లు, అరుదైన సెషన్‌లు, అధిక ఖర్చులు... ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయి. కోవిడ్ కల్లోల కాలం తరువాత ఆటిజం కేసుల సంఖ్య 30 శాతం పెరిగిందనే

# అచ్చం అమ్మలా...




వార్త ముగ్గురు మిత్రులను ఆందోళనకు గురి చేసింది.

### ఆ పరిశోధన ఫలితమే....

శాస్త్రీయమైన మార్గదర్శకత్వం ఉంటే 'ఇలా చేయాలి...అలా చేయకూడదు' అనే అవగాహన తల్లిదండ్రులకు ఉంటుంది. అయితే చాలామంది తల్లిదండ్రులకు శాస్త్రీయ మార్గదర్శకత్వం దొరకడం లేదు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని టెక్నికల్ స్టూడెంట్స్‌గా 'ఆటిజం కేర్'కు సంబంధించి అందుబాటులో ఉండే, తక్కువ ఖర్చు అయ్యే సాంకేతికత వైపు దృష్టి పెట్టిన ముగ్గురు మిత్రులు ఎన్నో పరిశోదనలు చేశారు. వారి పరిశోధన ఫలితమే.. 24/7 థెరపటిక్ ఏఐ--పవర్డ్ చాట్‌బాట్. 'ఇలా ఉండాలి... అంటూ చాట్‌బాట్‌కు సంబంధించి ఐడియా అయితే ఉందిగానీ, ఎలాంటి టూల్స్‌ను ఉపయోగించాలనేది మాకు తెలియదు' అని తొలిరోజులను గుర్తు చేసుకున్నాడు అభిషేక్. సాంకేతికతకు సంబంధించి తమ డిపార్ట్‌మెంట్ హెడ్ సహాయం తీసుకున్నారు. దీనికి ముందు...'చాట్‌జీపీటి కూడా ఆటిజంకు సంబంధించి మనం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతుంది కదా, మరి మీ ప్రత్యేకత ఏమిటి?' అని డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రశ్నించారు. దీంతో మరింత లోతుగా పర్యిశోధించాలనుకున్నారు. గూగుల్ సహకారంతో జరిగిన 'హాక్‌థాన్' వారికి ప్రోత్సాహాన్ని ఇచ్చింది. నెలరోజుల పాటు మెంటార్‌షిప్, గూగుల్ క్లౌడ్ టూల్స్‌కు యాక్సెస్ దొరకడంతో తమ సాంకేతిక విధానాన్ని అన్ని రకాలుగా మెరుగుపర్చుకునే అవకాశం వచ్చింది.

### స్కోర్ ఆధారంగా....

డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రశ్న ముగ్గురిని విస్తృతమైన పరిశోధన క్షేత్రంలోకి తీసుకువెళ్లింది. తమ అన్వేషణలో భాగంగా రీట్రైవల్--అగ్‌మెంటెడ్ జనరేషన్ (ఆర్‌ఏజీ), ఆగ్నెటిక్ ఏఐలాంటి సాంకేతికతను అధ్యయనం చేయడం ప్రారంభించారు. కుటుంబాలతో ఎక్కువ సమయం గడిపిన కొద్దీ ప్రతి బిడ్డ అవసరాలు భిన్నంగా ఉంటాయని, ఆ అవసరాలకు తగినట్లుగా పరిష్కారాలు ఉండాలని ఆలోచించారు. అప్లికేషన్‌లో ఏక్యూ పరీక్షను ప్రవేశపెట్టారు. ఇది ప్రామాణికమైన క్లినికల్ స్క్రీనింగ్ సాధనం. దీనిని మరింత పర్సనలైజ్‌డ్‌గా తీర్చిదిద్దారు.

'తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చినప్పుడు చాట్‌బాట్ స్కోర్‌ను రూపొందిస్తుంది. స్కోర్ 20 కంటే తక్కువ ఉంటే తక్కువ అని, 20 నుండి 30 మధ్య ఉంటే మధ్యస్థం అని, 30 కంటే ఎక్కువ ఉంటే సమస్య అధికం అని అర్థం. వీటి ఆధారంగా మేము సమాధానాలను సర్దుబాటు చేస్తాం' అని విపులీకరించాడు అభిషేక్. రెండో దశలో భాగంగా థెరపిస్ట్‌లతో మాట్లాడి వారు నిర్వహించే సెషన్‌లలోని విషయాల గురించి తెలుసుకున్నారు. ఆటిజం పిల్లలకు సంబంధించి తల్లిదండ్రులు రోజువారీగా ఎదుర్కొనే ఇబ్బందులు... అస్మాత్తుగా తీవ్రమైన కోపం, నిద్ర సమస్యలు... మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకొని బిహేవియరల్ ట్రాకర్‌ను రూపొందించారు.

### డైలీ ట్రాకర్

పిల్లల్లో కొన్ని కీలక ప్రవర్తనలను (కీ బిహేవియర్స్) గుర్తించాం. నిద్ర తీరు, సంభాషణ, మానసిక స్థితి... మొదలైన వాటి ఆధారంగా తల్లిదండ్రులు తమ పిల్లల అవసరాలను నిరంతరం పర్యవేక్షించేలా డైలీ ట్రాకర్‌ను రూపొందించాం. తల్లిదండ్రులు రోజూ నమోదు చేసే వివరాలను వీక్లి ఇన్‌సైట్స్‌గా కన్వర్ట్ చేస్తుంది సిస్టమ్. కీలకమైన ప్రవర్తనల ఆధారంగా ఆటిజం ఉన్న పిల్లలను దృష్టిలో పెట్టుకొని డ్యాష్‌బోర్డ్ తయారవుతుంది. పిల్లలకు ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు ఏం చేయాలో తల్లిదండ్రులకు అర్థం కాకపోతే చాట్‌బాట్‌ను అడగవచ్చు. అది క్షణాల్లోనే సమాధానం ఇస్తుంది.

# జేబులో జ్యూసర్.. బాటిల్ బ్యాగ్ ఇవిగో సమ్మర్ గ్యాడ్జెట్స్






మీ సమ్మర్‌ను రిఫ్రెషింగ్‌గా మార్చే 'స్మార్ట్' మ్యాజిక్ ఇదిగో! ఈ అదిరిపోయే గాడ్జెట్స్‌తో చెమటలకు గుడ్ బై చెప్పేసి, చిల్ అవ్వండి!

జేబులో జ్యూసర్!

ఆఫీసులో ఉన్నప్పుడైనా లేదా జిమ్ పూర్తి చేసొచ్చినా, బయట దొరికే షుగర్ డ్రింక్స్ తాగి విసిగిపోయారా? ఎక్కడున్నా సరే 'ఫ్రెష్'గా జ్యూస్ చేసుకోవాలనుకుంటున్నారా? ఇందుకోసమే వచ్చేసింది ఈ రీచార్జబుల్ పోర్టబుల్ జ్యూసర్! ఇది మామూలు మిక్సీ కాదు, మీరు ఎక్కడికి వెళ్లినా వెంట తీసుకెళ్లగలిగే ఒక మినీ మ్యాజిక్ బాటిల్! పైగా దీనికి వైర్లు లేదా ప్లగ్ పాయింట్లతో పనిలేదు. ఇందులో ఉన్న పవర్‌ఫుల్ బ్యాటరీని మీ మొబైల్ చార్జర్ లేదా పవర్ బ్యాంక్‌తో చార్జ్ చేసుకుంటే చాలు. ప్రయాణాల్లో ఉన్నా, క్యాంపింగ్‌లో ఉన్నా సెకన్లలో తాజా ఫ్రూట్ జ్యూస్‌లు, స్మూతీలు రెడీ అయిపోతాయి. జ్యూసర్ లీక్--ప్రూఫ్ డిజైన్‌తో వస్తుంది, కాబట్టి మీ బ్యాగ్‌లో పెట్టుకున్నా చిందుతుందనే భయం ఉండదు. ధర రూ. 570 మాత్రమే!

### బాటిల్ బ్యాగ్!

బయటకి వెళ్ళినప్పుడు వాటర్ బాటిల్‌ను చేత్తో పట్టుకోలేక, బ్యాగ్‌లో పెడితే లోపల ఉన్న వస్తువులు తడిసిపోతాయని టెన్షన్ పడుతున్నారా? ఇకపై మీ బాటిల్‌ను స్టయిలిష్‌గా మోసుకెళ్లడానికి వచ్చేసింది ఈ వాటర్ బాటిల్ క్యారియర్ బ్యాగ్! ఇందులో బాటిల్‌తో పాటు మీ ఫోన్, డబ్బులు లేదా తాళాలు పెట్టుకోవడానికి ఒక జిప్పర్ పాకెట్ కూడా ఉంటుంది. పైగా దీనికి ఉన్న అడ్జస్టబుల్ షోల్డర్ స్ట్రాప్ వల్ల ఎవరికైనా ఇట్టే సెట్ అయిపోతుంది. వాటర్ ప్రూఫ్ మెటీరియల్‌తో తయారు చేయడం వల్ల వర్షం పడినా మీ ఫోన్, బాటిల్ సేఫ్‌గా ఉంటాయి! ఆఫీసుకైనా, జిమ్‌కైనా లేదా ట్రావెలింగ్‌కైనా ఈ బ్యాగ్ మీకు మంచి క్లాసీ లుక్‌ను ఇస్తుంది.

ధర రూ. 500 మాత్రమే!

### ఐస్ ముక్కల 'మ్యాజిక్ కప్పు'!

ఫ్రిజ్‌లో ఉన్న ఐస్ ట్రే నుంచి ఐస్ ముక్కల్ని తీయడానికి కుస్తీ పడుతున్నారా? తీరా తీశాక అవి అక్కడక్కడా విరిగిపోయి చిరాకు తెప్పిస్తున్నాయా? అయితే మీకోసం వచ్చేసింది ఈ సిలికాన్ ఐస్ మేకర్ కప్పు! ఇది మామూలు ఐస్ ట్రే కాదు, ఒక స్మార్ట్ సిలికాన్ సిలిండర్. ఇందులో నీళ్లు పోసి ఫ్రిజ్‌లో పెట్టుకుని ఐస్ తయారు చేసుకోవచ్చు. దీనికున్న చిన్న బటన్ నొక్కితే చాలు, అరవై చిన్న చిన్న ఐస్ ముక్కలు టకటకా రాలిపోతాయి! చూడటానికి కప్పులా చాలా చిన్నగా ఉంటూ, మీ ఫ్రిజ్‌లో అస్సలు చోటు ఆక్రమించదు. ఫుడ్ గ్రేడ్ సిలికాన్ తో తయారవ్వడం వల్ల చాలా సేఫ్, పైగా దీనికి ఉన్న మూత వల్ల ఫ్రిజ్‌లోని ఇతర వాసనలు ఐస్‌కు అంటుకోవు. ధర కేవలం రూ. 400 మాత్రమే!

## జోగినులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల వేడుకల్లో పాల్గొన్న పొన్నం ప్రభాకర్

అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించిన మంత్రి

జోగినులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తామని వెల్లడి



హైదరాబాద్: లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జోగినుల కోసం కీలక ప్రకటనలు చేశారు. జోగినులకు ప్రత్యేక గుర్తింపునిస్తూ ఐడెంటిటీ కార్డులు (గుర్తింపు కార్డులు) జారీ చేయడంతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజలందరికీ ఇది అత్యంత శుభదినమని, అమ్మవారి దివ్య ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, విశిష్ట సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతరను ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిందని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కాస్త ఒత్తిడి పెరిగినప్పటికీ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో సేవలందించారని కొనియాడారు. జోగినులకు సమాజంలో తగిన గుర్తింపు కల్పించే దిశగా ప్రభుత్వం సానుకూలంగా అడుగులు వేస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినులను మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ సభ్యులుగా నియమించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో దేవాదాయ, హోం, మున్సిపల్ శాఖల సమన్వయంతో బోనాల ఏర్పాట్లను మరింత వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. జోగినులకు అధికారిక గుర్తింపు కల్పించడంపై సంబంధిత శాఖ మంత్రితో చర్చించి త్వరలోనే తుది నిర్ణయం ప్రకటిస్తామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## జగన్ డైరెక్షన్ లోనే అటవిక చర్యలు.. రాష్ట్రం నుంచి తరిమికొట్టే రోజు దగ్గరపడింది: మంత్రి పార్థసారథి

జగన్ అండతో వైసీపీ నేతలు దాడులకు పాల్పడుతున్నారన్న మంత్రి

కర్నూలులో దళిత కుటుంబంపై వైసీపీ ఎమ్మెల్యే దాడి అమానుషం అని వ్యాఖ్యలు

దళితులు, మహిళలపై దాడులు జరుగుతున్నా జగన్ మౌనం దారుణమంటూ విమర్శలు


తప్పు చేస్తే సొంత నేతలనూ చంద్రబాబు మందలిస్తారని వెల్లడి

అరాచక శక్తులను ఉపేక్షించం, చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



రాష్ట్రంలో వైసీపీ నేతలు సాగిస్తున్న అరాచకాలు, దౌర్జన్యాల వెనుక ఆ పార్టీ అధినేత జగన్ డైరెక్షన్ ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ పెంచి పోషిస్తున్న రౌడీ మూకల ఆటవిక చర్యలతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, ఆ పార్టీని రాష్ట్రం నుంచి తరిమికొట్టే రోజు దగ్గరపడిందని ఆయన హెచ్చరించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతల దిగజారుడు రాజకీయాలపై విరుచుకుపడ్డారు. "ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుకు బాటలు వేస్తుంటే, మరోవైపు ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేని వైసీపీ.. యువతను గంజాయి, రౌడీయిజం వైపు మళ్లించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోంది. కులాల మధ్య చిచ్చుపెట్టడం, విధ్వంసం సృష్టించడమే వైసీపీలో కొనసాగడానికి అర్హతగా మారింది. తప్పు చేసి దొరికిపోయాక, 'రాజకీయ కక్ష సాధింపు' అంటూ సోషల్ మీడియాలో ఏడవడం ఆ పార్టీకి అలవాటైంది" అని పార్థసారథి ఎద్దేవా చేశారు. కర్నూలు జిల్లాలో వైసీపీ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు ఒక దళిత కుటుంబంపై బరిసెలు, మారణాయుధాలతో దాడికి పాల్పడడం హేయమైన చర్య అని మంత్రి తీవ్రంగా ఖండించారు. "ఒక దళిత సోదరి ఇంట్లోకి చొరబడి, ఆమె బట్టలు చించి అవమానించి, పైగా బాధితులే బట్టలు చించుకున్నారని సిగ్గులేకుండా ప్రచారం చేయడం వైసీపీ నీచ రాజకీయాలకు పరాకాష్ఠ. శ్రీకాకుళంలో మహిళా సీఐని అవమానించిన ఘటన నుంచి నేటి వరకు దళితులు, మహిళలపై వైసీపీ నేతల దాడులు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్నాయి" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 45 ఏళ్లు దాటిన గొర్రెల కాపరి మరణంపై జగన్ చేసిన వ్యాఖ్యలు, పేదల ప్రాణాలంటే ఆయనకున్న చులకన భావాన్ని, విపరీత మనస్తత్వాన్ని బయటపెట్టాయని అన్నారు. తమ పార్టీ నేతలు తప్పు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు మందలించి సరైన మార్గంలో పెడతారని, కానీ జగన్ మాత్రం తన పార్టీ నేతల అరాచకాలకు అండగా నిలుస్తూ వారిని మరింత ప్రోత్సహిస్తున్నారని పార్థసారథి విమర్శించారు. "నా ఎస్సీ, నా బీసీ, నా మైనారిటీ అని ఎన్నికల ముందు నాటకాలు ఆడిన జగన్, ఇప్పుడు అదే దళితులు, బలహీన వర్గాలపై దాడులు జరుగుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదు?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రాజ్యాంగ వ్యతిరేక శక్తులు ఎంతటివారైనా కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, చట్టం తనపని తాను చేసుకుపోతుందని, దోషులకు కఠిన శిక్షలు తప్పవని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. ఇటువంటి అరాచక శక్తులను కూకటివేళ్లతో పెకిలించి వేస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు.

## మునిగిపోతున్న తీరప్రాంత నగరాలు.. శాస్త్రవేత్తల అధ్యయనంలో ఆసక్తికర విషయాలు



సినిమాల్లో సముద్రం నగరాలను మింగేసే దృశ్యాలు చూస్తుంటాం. అవి కల్పిత కథలుగా అనిపించినా, ఇప్పుడు అదే దిశగా పరిస్థితులు మారుతున్నాయని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. వాతావరణ మార్పులతో సముద్ర మట్టం పెరగడం ఒక కారణమైతే, తీర ప్రాంతాల్లో నేల క్రమంగా కుంగిపోవడం మరో పెద్ద ముప్పుగా మారిందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ రెండు కారణాల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నట్లు వెల్లడైంది. 'టెక్నికల్ యూనివర్సిటీ ఆఫ్ మ్యూనిచ్' (టీయూఎం), టులేన్ యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన అధ్యయనం నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురితమైంది. తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు సగటున ఏడాదికి 6 మిల్లీమీటర్ల మేర సముద్ర మట్టం పెరుగుదల ప్రభావాన్ని ఎదుర్కొంటున్నారని పరిశోధన తెలిపింది. ఇది ప్రపంచ సగటు కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. ప్రపంచవ్యాప్తంగా 50 కోట్ల మందికి పైగా ప్రజలు తక్కువ ఎత్తులో ఉన్న తీర ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అలాంటి ప్రాంతాల్లో సముద్ర మట్టం పెరగడమే కాదు, నేల కూడా క్రమంగా దిగజారడం పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మారుస్తోందని శాస్త్రవేత్తలు వివరించారు. తీర ప్రాంతాల్లో భూగర్భ జలాలను అధికంగా తోడేయడం, చమురు, సహజవాయువు వెలికితీత, నదీ డెల్టాల్లోని మృదువైన నేల కుంగిపోవడం, భారీ భవనాల బరువు వంటి కారణాలతో భూమి దిగజారుతోందని అధ్యయనం వెల్లడించింది. దీనికి తోడు భూకంప ఫలకాల్లో కదలికలు, మంచు యుగం తర్వాత భూపొరలో జరుగుతున్న సహజ మార్పులు కూడా ప్రభావం చూపుతున్నాయని పేర్కొంది. కొన్ని దేశాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, నైజీరియా, ఈజిప్ట్, చైనా, ఇండోనేషియా తీర ప్రాంతాల్లో ఏడాదికి 7 నుంచి 10 మిల్లీమీటర్ల మేర సముద్ర మట్టం పెరుగుదల నమోదవుతోంది. అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీలో ఈ పెరుగుదల 4 నుంచి 5 మిల్లీమీటర్ల మధ్య ఉంది. ఇండోనేషియా రాజధాని జకార్తా అత్యంత ప్రమాదంలో ఉన్న నగరంగా అధ్యయనం పేర్కొంది. అక్కడ సగటున ఏడాదికి 13.7 మిల్లీమీటర్ల మేర నేల కుంగిపోతోంది. కొన్ని ప్రాంతాల్లో ఈ వేగం 42 మిల్లీమీటర్ల వరకు నమోదైంది. చైనాలోని టియాంజిన్, థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్, నైజీరియాలోని లాగోస్, ఈజిప్ట్‌లోని అలెగ్జాండ్రియా కూడా ప్రమాదకర జాబితాలో ఉన్నాయి. అయితే అన్ని తీర ప్రాంతాల్లో ఇదే పరిస్థితి లేదని పరిశోధకులు తెలిపారు. స్వీడన్, ఫిన్‌లాండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భూమి పైకి లేస్తుండటంతో అక్కడ సముద్ర మట్టం ప్రభావం తక్కువగా కనిపిస్తోందని వివరించారు. భూగర్భ జలాల వినియోగాన్ని నియంత్రించడం ద్వారా నేల కుంగిపోవడాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు సూచించారు. ఒకప్పుడు ఏడాదికి 10 సెంటీమీటర్లకుపైగా కుంగిపోయిన టోక్యోలో ప్రభుత్వ చర్యలతో పరిస్థితి మెరుగుపడిందని గుర్తు చేశారు. ఇలాంటి చర్యలు ఇతర దేశాలు కూడా చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# రీల్ కూడా వార్తే..

## ప్రభుత్వ నియంత్రణ పరిధిలోకి ఇన్‌ఫ్లుయెన్సర్లు

## ఐటీ నిబంధనలకు సవరణలు ప్రతిపాదించిన కేంద్రం

## అమలైతే పోస్ట్ చేసే ప్రతి విషయంపై పెరగనున్న నిఘా

వార్తలు, రాజకీయ సంబంధ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారా? రానున్న రోజుల్లో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాల్సిందే. ఐటీ నిబంధనలు--2021కి కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ కొన్ని సవరణలను ప్రతిపాదించింది. ఇవి కార్యరూపంలోకి వస్తే యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను కూడా ప్రచురణకర్తలుగా పరిగణిస్తారు. అంటే వారు పోస్ట్ చేసే ప్రతి విషయంపై ప్రభుత్వ నిఘా, బాధ్యత పెరుగుతుంది.

క్రియేటర్లూ జాగ్రత్త..

వార్తలు, రాజకీయ సంబంధ పోస్టులను పంచుకునే యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లను ఇప్పటివరకు ప్రభుత్వం వార్తా సంస్థలుగా గుర్తించలేదు. దీనివల్ల టీవీ చానెళ్లకు ఉండే కఠిన నిబంధనలు వీరికి ఉండేవి కావు. ప్రతిపాదిత కొత్త సవరణల ప్రకారం ఏదైనా కంటెంట్‌ను 'తప్పు'అని ప్రభుత్వం భావిస్తే.. దాన్ని వెంటనే తొలగించే అధికారం ప్రభుత్వానికి పెరుగుతుంది. అంటే సోషల్ మీడియాలో పోస్ట్ చేసేటప్పుడు క్రియేటర్లు మరింత జాగ్రత్తగా ఉండాలి. లేదంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

### ఏమిటీ కొత్త ప్రతిపాదన?

సమాచార సాంకేతికత (మధ్యవర్తిత్వ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నియమావళి) రెండో సవరణ నిబంధనలు--2026 కోసం కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ ఒక ముసాయిదాను విడుదల చేసింది. దీనిపై ఏప్రిల్ 14 వరకు ప్రజల అభిప్రాయాలను కోరింది. సురక్షితమైన ఇంటర్నెట్‌ను నిర్మించడమే దీని లక్ష్యమని ప్రభుత్వం చెబుతుండగా.. విమర్శకులు మాత్రం ఇది సామాన్యుల డిజిటల్ వాక్ స్వాతంత్ర్యంపై ప్రభుత్వానికి అపరిమితమైన కొత్త అధికారాలను కట్టబెడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ ఈ ముసాయిదా నిబంధనలను డిజిటల్ నియంతృత్వంగా అభివర్ణించింది.




### పరిధిలోకి ఎవరు వస్తారు?

ఈ సవరణలు యూట్యూబర్లు, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ క్రియేటర్లు, 'ఎక్స్'యూజర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లతో సహా ప్రైవేట్ వ్యక్తులు పోస్ట్ చేసే వార్తలు, రాజకీయ అభిప్రాయాలతో కూడిన కంటెంట్ ఐటీ నిబంధనలలోని 'పార్ట్--3'పరిధిలోకి వస్తాయి. గతంలో వృత్తిపరమైన మీడియా సంస్థలకు మాత్రమే పరిమితమైన మూడంచెల పర్యవేక్షణ విధానం ఇకపై వీరికి కూడా వర్తిస్తుంది.

### కొత్త నిబంధన ఏమిటి?

ప్రభుత్వం జారీ చేసే లిఖితపూర్వక వివరణలు, సలహాలు, ఉత్తర్వులు, మార్గదర్శకాలను సోషల్ మీడియా సంస్థలు కచ్చితంగా పాటించాలి. ఏదైనా ప్లాట్‌ఫాం నిరాకరిస్తే వాటికి ఉన్న 'సేఫ్ హార్బర్'రక్షణను ప్రభుత్వం రద్దు చేస్తుంది. సాధారణంగా సోషల్ మీడియాలో ఎవరో ఒకరు తప్పుడు పోస్ట్ పెడితే దానికి ఆ సంస్థను బాధ్యులను చేయకూడదనేది సేఫ్ హార్బర్ నిబంధన ఉద్దేశం. ఈ రక్షణ పోతే యూజర్లు చేసే ప్రతి తప్పుకు లేదా పెట్టే ప్రతి వివాదాస్పద పోస్ట్‌కు సదరు కంపెనీయే బాధ్యత వహించాల్సి ఉంటుంది. దీనివల్ల కోర్టు కేసులు, భారీ జరిమానాలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

### ఎంత సమయంలో తొలగించాలి?

నోటీసు అందిన 2--3 గంటల్లో ప్లాట్‌ఫాంలు సదరు కంటెంట్‌ను తొలగించాల్సి ఉంటుంది. 2021 నిబంధనల ప్రకారం గతంలో ఉన్న 24--36 గంటల సమయ పరిమితితో పోలిస్తే ఇది చాలా పెద్ద మార్పు.

### విస్తృత చర్యల్లో భాగమా?

ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్రం డీప్‌ఫేక్స్, ఏఐ ద్వారా సృష్టించిన కంటెంట్‌పై కొన్ని నిబంధనలు తెచ్చింది. దీని ప్రకారం అలాంటి కంటెంట్ ఏఐతో రూపుదిద్దుకుందని లేబుల్ వేయడం, ఫిర్యాదు వచ్చిన వెంటనే త్వరగా తొలగించడం తప్పనిసరి చేశారు. ఇప్పుడు వస్తున్న కొత్త ఐటీ ప్రతిపాదన దీనికి తదుపరి దశ. ఆన్‌లైన్లో ప్రజలు మాట్లాడే లేదా పెట్టే పోస్టులపై ప్రభుత్వ పర్యవేక్షణను మరింత పటిష్టం చేయడం దీని ప్రధాన లక్ష్యం.

# నేపాల్‌లో మారిందేమిటి?!



తిరుగుబాటు గాలి ఒకచోట పుట్టి చప్పున చల్లారిపోదు. అది సమస్య ఉన్నచోటకల్లా పోయి నిప్పు రాజేస్తుంది. శ్రీలంకలో ప్రజా ఉద్యమానికి జడిసి పాలకులు పదవులూ, ప్యాలెస్‌లూ వదిలి నిష్క్రమించిన తరహాలోనే బంగ్లాదేశ్‌లో కూడా యువజనం ధాటికి 2024 ఆగస్టులో ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి హుటాహుటీన న్యూఢిల్లీకి చేరుకుని ఆశ్రయం తీసుకోక తప్పలేదు. ఈ రెండింటినీ చూసి కావొచ్చు... నేపాల్‌లో సైతం జెన్ జీ తరం నిరుడు సెప్టెంబర్‌లో అధికార పీఠాలను కదిలించారు. అక్కడ జరిగిన ఎన్నికల్లో శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు భిన్నంగా యువతరం రాజకీయాల్లోకొచ్చి విజయం సాధించారు. ప్రముఖ ర్యాపర్, కఠ్మాండు మేయర్ బాలేంద్ర షా ప్రధాని అయ్యారు. ఆయనతోపాటు అనేక కొత్త ముఖాలు పార్లమెంటులోకి అడుగుపెట్టాయి. ఆ రకంగా నేపాల్ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. కానీ మాజీ ప్రధాని, సీపీఎన్(యూఎంఎల్) అధినేత కేపీ శర్మ ఓలిని శుక్రవారం అరెస్టు చేయడాన్ని గమనిస్తే శ్రీలంక, బంగ్లాదేశ్‌ల మాదిరి కాకుండా గత పాలకుల్ని వేధించటమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు కనబడుతోంది. శ్రీలంకలో మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేను నిరుడు అవినీతి ఆరోపణలపై అరెస్టు చేసిన సంగతి నిజమే అయినా, ఆ వెంటనే ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. బంగ్లాదేశ్‌లో అయితే వేధింపు రాజకీయాలకు తాను వ్యతిరేకమని కొత్త ప్రధాని తారిక్ రెహ్మాన్ ప్రకటించి ఇంతవరకూ విపక్ష నేతల జోలికి పోలేదు. హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ ఇప్పటికీ భారత్‌ను కోరుతున్న మాట వాస్తవమే అయినా, అదే పనిగా పేచీకి దిగే ఉద్దేశం ప్రస్తుతానికైతే దానికి ఉన్నట్టు కనబడదు. నేపాల్‌లో నిరుడు సెప్టెంబర్‌లో జరిగిన నిరసనోద్యమంలో 77 మంది ప్రాణాలు బలిగొన్న భద్రతా బలగాల కాల్పులకు కారణమన్న కేసులో శర్మ ఓలిని, అప్పటి హోంమంత్రి రమేష్ లేఖక్‌లను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం జరిగిన నేపాల్ కొత్త కేబినెట్ తొలి సమావేశంలోనే ఈ నిర్ణయం తీసుకోవటం అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రత్యేక కోర్టు మాజీ న్యాయమూర్తి గౌరీ బహదూర్ కార్కీ నేతృత్వంలోని విచారణ కమిషన్ నివేదిక ఆధారంగా ఈ అరెస్టులు జరిగాయి. నిజానికి ఆ కమిషన్ ఓలి అపరాధాన్ని నిర్ధారించలేదు. కానీ కాల్పులను ఆయనగానీ, లేఖక్‌గానీ ఆపలేకపోయారని తెలిపింది. నేపాల్‌లో ఉద్యమకాలంలో జరిగిన హింస తక్కువేమీ కాదు. పార్లమెంటు ఆవరణలో, కోర్టుల్లో గుంపులు జొరబడి విధ్వంసానికి దిగాయి. 65 మంది రాజకీయ నాయకుల, పలు వ్యాపారవేత్తల ఇళ్లు, అన్ని పార్టీల కార్యాలయాలు, జైళ్లు ఉద్యమకారుల ధాటికి దెబ్బతిన్నాయి. అలాంటి సందర్భాల్లో ఏ దేశంలోనైనా భద్రతాదళాలు మౌనంగా ఉండగలవా? అయితే ప్రదర్శకులను చెదరగొట్టే ఉద్దేశంతోకాక వారి ప్రాణాలు తీయ టానికే కాల్పులు జరిపారన్న ఆరోపణలపై అన్ని కోణాల్లోనూ విచారణ జరిపి కారకుల్ని శిక్షించాల్సిందే. కానీ కక్ష తీర్చుకోవటమే ముఖ్యమన్నట్టు ప్రవర్తిస్తున్న తీరే ఆశ్చర్యం కలిగిస్తుంది. రిపబ్లిక్ గా ఏర్పడ్డాక నేపాల్‌లో జరిగిన పరిణామాలకు అన్ని పార్టీల నేతలూ బాధ్యులే. రాచరికాన్ని ప్రజలెందుకు తరిమికొట్టారో గ్రహించక ఫిరాయింపులతో ప్రభుత్వాలను పడగొట్టడం, అవినీతికి పాల్పడటం అక్కడి నాయకులకు రివాజయింది. వీటన్నిటినీ చూసి తీవ్రంగా కలతచెందబట్టే జెన్ జీ తరం జూలు విదిల్చింది. అదొక్కటే కారణం కాదు. యువత ఉపాధి లేమితో తీవ్ర ఇబ్బందులకు లోనవుతోంది. కొలువులు దొరక్క నైరాశ్యంలో కూరుకుపోతోంది. ఇక ఆశ్రిత పక్షపాతం, అవినీతి, ఆర్థిక వ్యత్యాసాలు సరేసరి. అత్యధిక శాతం యువత పిడికెడు మెతుకుల కోసం భారత్ సహా పలు దేశాలకు వలసపోవటం, ఎంతోకొంత మిగిల్చి కుటుంబాలకు పంపటం మామూలే. అలా పంపుతున్న డబ్బే నేపాల్ జీడీపీలో అధిక శాతం ఆక్రమిస్తోందంటే ఆశ్చర్యం కలుగుతుంది. తయారీరంగ పరిశ్రమలపైనా, ఇతర ప్రాజెక్టులపైనా దృష్టి కేంద్రీకరిస్తే తమ పిల్లలు ఇక్కడే స్థిరపడటానికి అవకాశం ఉంటుందని అనేకులు ఎదురు చూస్తున్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవటానికి బదులు కక్ష రాజకీయాలతోనే పాలనకు శ్రీకారం చుట్టి తాను గత పాలకులకు భిన్నమేమీ కాదని బాలేంద్ర షా నిరూపించారు. తిరుగుబాటు స్ఫూర్తికి ఇది విఘాతం కలిగిస్తుంది.

# ఒంటరి మానవుడు ట్రంప్!



ఇరాన్‌తో యుద్ధం ముగిసే సమయానికి అమెరికా సర్వభ్రష్టమయ్యే సూచనలు కనబడు తున్నాయి. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ సలహాను శిరసావహించి యుద్ధంలోకి దిగిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఆయనతో చెడినట్టు కథనాలొస్తున్నాయి. గత ఏలుబడిలోనూ, రెండోసారి వచ్చాక అవకాశం దొరికినప్పుడల్లా నాటోను కించపరుస్తూ వ్యాఖ్యలు చేస్తున్న ట్రంప్ తాజాగా ఆ సంస్థ నుంచి తప్పుకోవాలనుకుంటున్నట్టు బుధవారం ప్రకటించారు. ఇన్నేళ్లుగా తమను బహిరంగంగా దూషిస్తున్నా మౌనంగా ఉండిపోయిన దేశాలు, ఆయన మాట విని ఇరాన్‌తో అనవసర కయ్యానికి దిగదల్చుకోలేదని గత నెల రోజులుగా వాటి ప్రవర్తన చెబుతోంది. హోర్మూజ్ జలసంధి దిగ్బంధాన్ని బద్దలు కొడదాం రమ్మని పిలుపునిస్తే ఎవరూ కదలకపోగా... దీంతో మాకేమిటి సంబంధమని స్పెయిన్ నిలదీసింది. మొదట్లో సిద్ధపడినట్టే కనిపించిన జర్మనీ, ఫ్రాన్స్ చివరకు మౌనం పాటించాయి. డీగోగార్షియా సైనిక స్థావరాన్ని ఇవ్వబోమని యుద్ధం తొలినాళ్లలో తిరస్కరించిన బ్రిటన్ అటుతర్వాత అంగీకరించినా, ఇప్పుడు అది సైతం యుద్ధ నౌకలను పంపేదిలేదని చెబుతోంది. సైనిక విమానాలు ఇంధనం నింపు కోవటానికి అనుమతించబోమని ఇటలీ చెప్పగా, ఇజ్రాయెల్‌కు ఆయుధాలతో వెళ్లే విమా నాలను తమ గగనతలంలోకి రానీయబోమని ఫ్రాన్స్ ప్రకటించింది. ఇలా ఎవరికి వారు మొహం చాటేస్తుండగా నాటో నుంచి తప్పుకోవటం తప్ప దిక్కులేదని ట్రంప్ భావించ టంలో ఆశ్చర్యం లేదు. నాటో ఆవిర్భవించి 77 యేళ్లు కావస్తోంది. స్థాపిత ఉద్దేశాలు మరిచి ప్రపంచ వ్యాప్తంగా అనేకచోట్ల అమెరికా ప్రయోజనాలు నెరవేర్చటానికి ముందుకురికిన ఆ సంస్థ వల్ల గతమంతా నెత్తుటితో తడిసింది. ఇన్ని దశాబ్దాల్లోనూ చోటుచేసుకున్న యుద్ధాల చిట్టా తీస్తే చాలావరకూ నాటోయే దోషిగా తేలుతుంది. పూర్వపు సోవియెట్ యూనియన్ నుంచి ముప్పు ముంచుకురాబోతున్నదని బెదిరి స్థాపించిన ఈ కూటమికి ఇన్నేళ్లలో ఒక్కసారంటే ఒక్కసారి కూడా ఆ వైపునుంచి బెడద ఏర్పడింది లేదు. 1989లో ప్రచ్ఛన్న యుద్ధం ముగిశాక అప్పటి సోవియెట్ అధ్యక్షుడు గోర్బచెవ్ వార్సా కూటమిని రద్దుచేశాం గనుక, నాటోను కూడా రద్దు చేయమని కోరగా అందుకు అమెరికా, పాశ్చాత్య దేశాలు అంగీకరించలేదు. కనీసం దాన్లో తమను కూడా చేర్చుకోవాలని ప్రతిపాదించినా అవి తిరస్కరించాయి. పైపెచ్చు నాటోను 'ఒక్క అంగుళం' కూడా విస్తరించబోమని, రష్యా సరిహద్దు దేశాలను చేర్చుకునేది లేదని ఇచ్చిన వాగ్దానాన్ని ఉల్లంఘించాయి. ప్రపంచంలో పనికిమాలిన సంస్థ ఏమైనా ఉన్నదంటే అది నాటోయే. ప్రచ్ఛన్న యుద్ధం ముగిశాక దాన్ని శాంతిస్థాపక సంస్థగా మారిస్తే ప్రపంచంలో సహజ వనరుల వినియోగం గరిష్ఠంగా పెరిగి సైనిక వ్యయానికయ్యే ఖర్చంతా ఆదా అయి అవిద్య, నిరు ద్యోగం, అధిక ధరలు, ప్రాణాంతక వ్యాధులు సమసిపోయేవి. ఐక్యరాజ్యసమితికయ్యే వార్షిక వ్యయంతో పోలిస్తే నాటో ఖర్చు 400 రెట్లు ఎక్కువ! ఇందులో అత్యధిక శాతం సొమ్ము మారణాయుధాలకూ, సైనిక స్థావరాల నిర్వహణకూ ఖర్చవుతుంది. నాటో పేరు చెప్పి వివిధ యూరప్ దేశాల్లో తిష్టవేసిన సైన్యంలో అమెరికా సైనికుల సంఖ్యే దాదాపు 20 లక్షలు! మిగిలిన దేశాలకు చెందినవారి సంఖ్య అందులో సగం కూడా ఉండదు. నాటో నుంచి వైదొలగుతామని ట్రంప్ చెబుతున్న కబుర్లు ఉత్త బడాయి మాటలు.

అదే అమలైతే ఇంటిదారిపట్టిన లక్షలాదిమంది సైనికుల్ని పోషించలేక అమెరికా ఆర్థిక వ్యవస్థ చతికిల బడుతుంది. అది సజావుగా సాగాలంటే, డాలర్ పచ్చగా కళకళలాడాలంటే ప్రపంచంలో ఏదో మూల మారణాయుధం పేలాల్సిందే! 'ఒక దశ దాటాక యుద్ధంలో నీకు ఆసక్తి లేకపోయినా, యుద్ధానికి నీపై ఆసక్తి తగ్గదు' అని రష్యా విప్లవ సారథుల్లో ఒకరైన మార్క్సిస్టు సిద్ధాంతకర్త ట్రాట్స్కీ అంటాడు. కొరివితో తలగోక్కున్న చందంగా ఇరాన్‌పై అనవసర యుద్ధానికి దిగిన ట్రంప్‌కు దాన్నుంచి బయటపడటం ఎలాగో తెలియటం లేదు. అయినా రోజురోజుకూ పడిపోతున్న స్టాక్ మార్కెట్లను మాయజేయటం కోసం యుద్ధ విరమణ తథ్యమంటూ ప్రకటించటానికి ఆయన అలవాటుపడ్డారు. ఆ మాటెలా ఉన్నా ట్రంప్ బెదిరింపు నిజమై నాటో కనుమరుగైతే ప్రపంచం కాస్త ప్రశాంతంగా ఉంటుంది.



# వారణాసి నుంచి రామాయణం దాకా.. 'వారణాసి'పై రాజమౌళి బిగ్ అప్‌డేట్

**చిత్రం షూటింగ్ ఇప్పటికే 80 శాతం పూర్తి**

**వారణాసి నుంచి అంటార్కిటికా, రామాయణ యుగం వరకు సాగే కథ**

**హీరోయిన్‌గా ప్రియాంక చోప్రా, విలన్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్**

**వచ్చే ఏడాది ఏప్రిల్ 7న సినిమా విడుదల చేసేందుకు ప్లాన్**

ప్రపంచవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్... వారణాసి. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న ఈ గ్లోబల్ అడ్వెంచర్ చిత్రంపై ఒక భారీ అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమా షూటింగ్ దాదాపు 80 శాతం పూర్తయిందని, కేవలం చిన్న చిన్న సన్నివేశాల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉందని రాజమౌళి స్వయంగా వెల్లడించారు. సినిమాలోని కీలకమైన సన్నివేశాలు, భారీ యాక్షన్ ఘట్టాల చిత్రీకరణ ఇప్పటికే ముగిసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. తాజా ఇంటర్వ్యూలో రాజమౌళి మాట్లాడుతూ, సినిమా కథ, దాని పరిధి గురించి ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. ఇది ఒక భారీ యాక్షన్-అడ్వెంచర్ చిత్రమని, ఇందులో టైమ్ ట్రావెల్ అంశం కూడా ఉంటుందని తెలిపారు. ఈ కథ కోసం దాదాపు నాలుగున్నర సంవత్సరాలుగా (2022 నుంచి) పనిచేస్తున్నట్లు చెప్పారు. కథ వారణాసిలో మొదలై, అంటార్కిటికా, ఆఫ్రికాకు ప్రయాణించి, అక్కడి నుంచి ఏకంగా రామాయణ యుగానికి వెళ్లి, తిరిగి వారణాసికి చేరుకుంటుందని వివరించారు. తనకు 'ఇండియానా జోన్స్' వంటి అడ్వెంచర్ కథలంటే చాలా ఇష్టమని, ఈ సినిమా ఆ తరహాలోనే ఉంటుందని అన్నారు. సినిమాను పూర్తిస్థాయిలో ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నట్లు రాజమౌళి తెలిపారు. కథకు ఉన్న భారీ స్పాన్ కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అంటార్కిటికాలో 300 అడుగులకు పైగా ఎత్తున్న మంచు పర్వతం, రామాయణ కాలంలోని భారీ వానర సైన్యం వంటి సన్నివేశాలను అత్యంత ప్రభావవంతంగా చూపించడానికి ఐమాక్స్ కెమెరాలు వాడుతున్నట్లు చెప్పారు. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తన సినిమాల్లో ఐమాక్స్ టెక్నాలజీని వాడిన విధానం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని పేర్కొన్నారు. వారణాసి చిత్రంలో మహేశ్ బాబు సరసన గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా, ప్రముఖ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్. నారాయణ, ఎస్.ఎస్. కార్తికేయ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్‌తో పాటే పోస్ట్-ప్రొడక్షన్ పనులు, అంతర్జాతీయ సంస్థలతో వీఎఫ్ఎక్స్ వర్క్ కూడా సమాంతరంగా జరుగుతున్నాయని రాజమౌళి వివరించారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది (2027) ఏప్రిల్ 7న విడుదల చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.




# తొలిసారిగా బేబీ బంప్ ఫొటోలు షేర్ చేసిన సమంత..

**దర్శకనిర్మాత రాజ్ నిడిమోరును పెళ్లాడిన సమంత**

**తొలి బిడ్డకు స్వాగతం పలకబోతున్నట్టు ఇటీవలే ప్రకటించిన సామ్**

**తాజా చిత్రం 'మా ఇంటి బంగారం'తో మరో హిట్ కొట్టిన సమంత**






స్టార్ హీరోయిన్ సమంత తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించి, అభిమానులకు మరిచిపోలేని సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇటీవల తాను గర్భవతినని వెల్లడించిన సమంత, ఇప్పుడు తొలిసారిగా బేబీ బంప్‌తో ఉన్న అధికారిక ఫొటోను పంచుకోవడంతో నెట్టింట ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ తాజా చిత్రంలో ఆమె మస్టర్డ్ యెల్లో రంగు కేప్ గౌన్‌లో, టర్కాయిస్ డ్రాప్ ఇయర్‌రింగ్స్, స్టైలిష్ బన్ హెయిర్‌స్టైల్‌తో ఎంతో అందంగా కనిపించారు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుండటంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఒకవైపు కెరీర్‌లో వరుస విజయాలను సాధిస్తూనే, మరోవైపు మాతృత్వపు తీపి అనుభూతిని స్వాగతించేందుకు సమంత సిద్ధమవుతున్నారు. ఇటీవల తన భర్త, దర్శకనిర్మాత రాజ్ నిడిమోరుతో కలిసి తమ తొలి బిడ్డకు స్వాగతం పలకబోతున్నట్లు ప్రకటించినప్పటి నుంచి, ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఆమె నేరుగా బేబీ బంప్ ఫొటోను షేర్ చేయడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. మరోవైపు, వృత్తిగత జీవితంలోనూ సమంత విజయాల పరంపర దిగ్విజయంగా కొనసాగుతోంది. ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. సమంత సోలో హీరోయిన్‌గా నటించిన చిత్రాల్లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ఇది సరికొత్త చరిత్ర సృష్టించింది. రాబోయే రోజుల్లో సమంత పూర్తి ఆరోగ్యంతో ఉంటూ, ఈ కొత్త జీవితంలోకి సంతోషంగా అడుగుపెట్టాలని కోరుకుంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో ప్రార్థనలు, శుభాకాంక్షల వర్షం కురిపిస్తున్నారు.

# నభా నటేష్ అందాల తుఫాన్.. ఈసారి హాట్‌నెస్ పీక్‌లో!



తెలుగు తెరపై తనదైన ముద్ర వేసిన అందాల భామ నభా నటేష్, తాజాగా సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది. బ్లాక్ కలర్ శారీలో తన హాట్ అందాలను ఆరబోస్తూ ఆమె ఇచ్చిన స్టిల్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. కొన్ని రోజుల తర్వాత రీ-ఎంట్రీ ఇచ్చిన ఈ 'ఇస్మార్ట్' పిల్లా, వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండటమే కాకుండా.. గ్లామర్ డోస్ పెంచి అభిమానుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. అసలు ఆ ఫోటోల విశేషాలేంటో చూద్దాం.

## బ్లాక్ శారీలో నభా మెరుపులు.. వైరల్ అవుతున్న ఫోటోలు:

నభా నటేష్ అంటేనే ఒక ఎనర్జీ. సినిమాల్లోనే కాదు, సోషల్ మీడియాలో కూడా ఆమె చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ కలర్ శారీలో అదిరిపోయే ఫోటోషూట్ చేసింది. తన నడుము ఒంపులు, ఎద అందాలు హైలెట్ అయ్యేలా ఆమె ఇచ్చిన బోల్డ్ స్టిల్స్ చూసి నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. "బ్లాక్ బ్యూటీ అంటే నీవే నభా" అంటూ కామెంట్స్ సెక్షన్‌ను నింపేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

## నన్ను దోచుకుందువటే నుండి ఇస్మార్ట్ శంకర్ వరకు:



కన్నడ సోయగం అయిన నభా, 2018లో 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఆమె దశను మార్చేసింది. ఆ సినిమాలో తెలంగాణ యాసలో మాట్లాడుతూ, మాస్ లుక్‌లో నభా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఇక ఆ ఒక్క సినిమాతో ఓవర్‌నైట్ స్టార్ అయిపోయిన ఈ బ్యూటీ, వరుసగా క్రేజీ ఆఫర్లను దక్కించుకుని తెలుగు ప్రేక్షకుల ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయింది.

## ప్రమాదం నుంచి కోలుకుని.. అదిరిపోయే రీ-ఎంట్రీ:

కెరీర్ ఫుల్ స్వింగ్‌లో ఉన్న సమయంలోనే నభాకు ఒక చిన్న యాక్సిడెంట్ జరిగింది. దీనివల్ల ఆమె కొంతకాలం పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చి బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. ఆ గ్యాప్ తర్వాత మళ్ళీ ఫుల్ ఎనర్జీతో రీ-ఎంట్రీ ఇచ్చింది. ఇక ఇటీవల ప్రియదర్శి సరసన 'డార్లింగ్' చిత్రంతో పలకరించినప్పటికీ, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయింది. అయినప్పటికీ నభా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు భారీ ప్రాజెక్టులు ఉండటం విశేషం.

## స్వయంభు, నాగబంధంతో మళ్ళీ ఫామ్‌లోకి:

ప్రస్తుతం నభా నటేష్ 'స్వయంభు', 'నాగబంధం' మరియు 'టైసన్ నాయుడు' వంటి విభిన్నమైన చిత్రాల్లో నటిస్తోంది. ఈ సినిమాలు ఆమె కెరీర్‌కు చాలా కీలకం కానున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్ డ్రామాగా వస్తున్న స్వయంభుపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాల్లో కనీసం రెండు హిట్టయినా నభా రేంజ్ మళ్ళీ టాప్ ప్లేస్‌కు వెళ్లడం ఖాయం. అటు గ్లామర్ పరంగా, ఇటు నటన పరంగా తనను తాను నిరూపించుకోవడానికి నభా గట్టిగానే ప్రయత్నిస్తోంది.

## ముగింపు: ఇస్మార్ట్ పిల్లా ఈజ్ బ్యాక్:

యాక్సిడెంట్ వంటి కష్టాలను దాటుకుని మళ్ళీ వెండితెరపై మెరవడానికి నభా చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తన గ్లామర్‌తో కుర్రాళ్ల మనసు గెలుచుకుంటూనే, మరోవైపు వైవిధ్యమైన పాత్రలతో మెప్పించడానికి సిద్ధమవుతోంది. మరి రాబోయే సినిమాలతో ఈ అందాల భామ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో వేచి చూడాలి. ఏది ఏమైనా, తన హాట్ ఫోటోలతో నభా మరోసారి సోషల్ మీడియా క్వీన్ అని నిరూపించుకుంది.



# రాయ్ లక్ష్మి బీచ్ గ్లామర్.. నెటిజన్లకు విజువల్ ట్రీట్!







సౌత్ ఇండియన్ సినిమా గ్లామర్ క్వీన్, 'రత్తాలు' ఫేమ్ రాయ్ లక్ష్మి మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తన హాట్ లుక్స్‌తో ఎప్పటికప్పుడు కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ భామ, తాజాగా స్విమ్మింగ్ పూల్‌లో చిల్ అవుతున్న ఫోటోలను షేర్ చేసింది. వెకేషన్ మూడ్‌లో ఉన్న లక్ష్మి, తన పర్‌ఫెక్ట్ ఫిగర్‌తో ఇంటర్నెట్‌ను హీటెక్కిస్తోంది. కేవలం గంటల్లోనే ఈ ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారి ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తున్నాయి. ఆ విశేషాలు చూద్దాం..

## వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. ఓనింగ్ ది మోమెంట్:

రాయ్ లక్ష్మి ప్రస్తుతం తన బిజీ షెడ్యూల్ నుంచి చిన్న బ్రేక్ తీసుకుని వెకేషన్ ఎంజాయ్ చేస్తోంది. ఇందులో భాగంగా స్విమ్మింగ్ పూల్‌లో దిగిన కొన్ని స్టన్నింగ్ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ ఫోటోలకు, నేను మాత్రమే.. ఈ క్షణాన్ని ఆస్వాదిస్తూ అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌ను జోడించింది. ఆమె చూపులు, ఆ గ్లామర్ చూస్తుంటే కుర్రాళ్లకు నిద్రపట్టడం కష్టమే అనిపిస్తోంది. ఎప్పటిలాగే తన స్టైలిష్ లుక్స్‌తో తనేంటో మరోసారి నిరూపించుకుంది.

## రత్తాలు క్రేజ్.. ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్:

తెలుగు ప్రేక్షకులకు రాయ్ లక్ష్మి అనగానే ముందుగా గుర్తొచ్చేది 'ఖైదీ నెంబర్ 150'లోని 'రత్తాలు రత్తాలు' సాంగ్. మెగాస్టార్ చిరంజీవితో కలిసి ఆమె వేసిన స్టెప్పులు థియేటర్లను ఊపేశాయి. అలాగే పవన్ కళ్యాణ్ 'సర్దార్ గబ్బర్ సింగ్'లో కూడా స్పెషల్ సాంగ్‌తో అలరించింది. కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే కాకుండా, 'కాంచనమాల కేబుల్ టీవీ' వంటి సినిమాల్లో హీరోయిన్‌గా నటించి తన నటనతోనూ మెప్పించింది. సౌత్ ఇండస్ట్రీలో గ్లామర్ అండ్ డ్యాన్స్ అంటే రాయ్ లక్ష్మి పేరే వినిపిస్తుంది.


## ఫిట్‌నెస్ రహస్యం.. 30 ప్లస్‌లోనూ అదే అందం:

రాయ్ లక్ష్మికి ప్రస్తుతం 36 ఇయర్స్, కానీ ఆమెను చూస్తుంటే ఇరవై ఏళ్ల అమ్మాయిలాగే కనిపిస్తుంది. ఆమె ఫిట్‌నెస్ పట్ల తీసుకునే జాగ్రత్తలే అందుకు కారణం. నిత్యం యోగా, జిమ్ వర్కవుట్స్ చేస్తూ తన బాడీని చాలా పర్‌ఫెక్ట్‌గా మెయింటైన్ చేస్తోంది. అందుకే ఆమె ఏ డ్రెస్ వేసినా, ముఖ్యంగా బికినీ ఫోటో షూట్‌లు చేసినా అవి ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతుంటాయి. టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ ఇలా అన్ని భాషల్లోనూ ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉండటానికి ఇదే ప్రధాన కారణం.

## సోషల్ మీడియా క్వీన్:

మొత్తానికి రాయ్ లక్ష్మి తన లేటెస్ట్ ఫోటోలతో మరోసారి హాట్ టాపిక్ అయిపోయింది. సినిమా అవకాశాల సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమె రేంజ్ తగ్గడం లేదు. తన వెకేషన్ ఫోటోలను చూసి నెటిజన్లు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. "నిజమైన బికినీ క్వీన్ అంటే నువ్వే" అంటూ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మరి ఈ రేంజ్ గ్లామర్ షో చేస్తున్న మన 'రత్తాలు'కు త్వరలోనే మరిన్ని క్రేజీ ఆఫర్లు రావాలని మనమూ కోరుకుందాం.

# దేశీ నైట్స్.. లుక్స్ తో చంపేస్తున్న బాలయ్య బ్యూటీ!



సమయం దొరికితే చాలు వెకేషన్స్ అంటూ ఎంజాయ్ చేస్తున్న హీరోయిన్స్ అటు డే టైం లోనే కాకుండా ఇటు నైట్ టైమ్స్ లో కూడా నగర అందాలను చూస్తూ.. ఆస్వాదిస్తూ గ్లామర్ తో అభిమానులను కూడా అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే బాల్కనీలో పౌర్ణమి వెన్నెలలో చల్లని గాలులకు మరింత హీట్ పుట్టించేలా అందంగా ముస్తాబయి అందరి మనసులు దోచుకుంటోంది ప్రముఖ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్. మెరూన్ రెడ్ కలర్ చీర కట్టి అందాలు ఆరబోస్తూ.. బాల్కనీలో నగర అందాలను ఆస్వాదిస్తూ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పైగా ఈ ఫోటోలకు దేశీ లుక్స్ అంటూ జోడించిన క్యాప్షన్ విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక ఈ మధ్యకాలంలో ఎక్కువగా గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రగ్యా జైస్వాల్ మరొకసారి మేడ మీద నుంచి అందాలు ఆరబోయడంతో అభిమానులు ఈమె అందానికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. ప్రగ్యా జైస్వాల్ అందం చూసి అభిమానులు ఒక్కొక్కరు ఒక్కో విధంగా కామెంట్ చేస్తూ ఆమెపై తమ ప్రేమను పంచుకుంటున్నారు. మొత్తానికైతే ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రగ్యా జైస్వాల్ మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్ లో చదివింది. అలాగే సింబయాసిస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న రోజుల్లోనే వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని విజయవంతమైన మోడల్గా ఎదిగింది. కళా, సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి గానూ 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృతిక్ పురస్కారం కూడా లభించింది. 2008లో సెమినా మిస్ ఇండియా అందాల పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ టైటిల్స్ ను సొంతం చేసుకుంది . అంతేకాదు డాబర్ వాటిక , మిలీనియం హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్, రిలయన్స్ డిజిటల్ ఎఫ్బిబి వంటి ఎన్నో పాపులర్ బ్రాండ్స్ కి అంబాసిడర్ గా కూడా చేసింది. అలా పాపులారిటీ సొంతం చేసుకున్న ప్రగ్యా జైస్వాల్ తొలిసారి 2014లో తెలుగు, తమిళ్ ద్విభాష చిత్రమైన డేగాలో అవకాశం అందుకుంది. ఆ తర్వాత టిట్టు ఎంబీఏ అనే హిందీ సినిమాతో బాలీవుడ్లోకి అడుగుపెట్టిన ఈమె 2015లో తెలుగులో వచ్చిన మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాతో ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోకపోయినా ఆ తర్వాత క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కంచె సినిమాలో నటించింది. ఈ సినిమాతో మంచి పేరు కూడా సొంతం చేసుకుంది. నిజానికి క్రిష్ గతంలో తీసిన గబ్బర్ ఈజ్ బ్యాక్ అనే సినిమాలో పాత్ర కోసం ఆడిషన్ ఇచ్చింది. కానీ ఆ పాత్ర ఆమెకు లభించలేదు. అందుకే క్రిష్ తన తదుపరి చిత్రంలో ఈమెకు అవకాశం కల్పించారు. ఇక అఖండ, డాకు మహారాజ్ సినిమాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. ఇప్పుడు మళ్లీ స్టార్ హోదాను దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed at RADHIKA OFFCE PRINTERS.Near D.No. 14-784, RAJ TOWERS, KAMALANAGAR, ANANTAPUR.A.P.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343. CELL:9494741301.